జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 15 సంచిక 131 విశాఖపట్నం | బుధవారం 26 జనవరి 2022 | 8 పేజీలు | వెల : 5.00


# ఉద్యోగులు తొందర పడ్డారా.. పంతానికి పోతున్నారా..?



అమరావతి: ఏపీలో ఉద్యోగ సంఘాల నేతలు సమ్మెకు నోటీసు ఇచ్చారు. పీఆర్సీ పైన చర్చల్లో జరిగిన నిర్ణయాలకు అనుగుణంగా జీవోలు లేవంటూ ఆందోళనకు దిగారు. ఫిట్ మెంట్ 23 శాతం ఇస్తున్నట్లుగా ఉద్యోగ సంఘాల సమక్షంలోనే ప్రకటించారు. పెండింగ్ డీఏలను ఈ నెల నుంచే చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. అడగకుండానే పదవీ విరమణ వయసును పెంచుతూ ప్రకటన చేసారు. అది ఎంత వరకు ఉద్యోగులకు మేలు చేస్తుందనే అంశం పక్కన బెడితే ఆ రోజున అందరూ స్వాగతించారు. అయితే, హెచ్ఆర్ఏ నిర్ణయం.. మూడు విధాలుగా పీఆర్సీ అమల్లో అశుతోష్ మిశ్రా కమిటీ సిఫార్సులు... సీఎస్ కమిటీ నివేదిక... కేంద్ర పీఆర్సీ విధానాల నుంచి ప్రభుత్వానికి మేలు చేసేవి ఎంపిక చేసుకొని.. రాష్ట్రంలో అమలు చేసే విధంగా ఉద్యోగులకు నష్టం జరిగేలా జీవోలు జారీ చేసారనేది ఉద్యోగ సంఘాల వాదన. ఉద్యోగులు పంతానికి పోతున్నారా దీంతో.. జీవోల జారీతో ఒక్క సారిగా ఉద్యోగ సంఘాలు తమ మధ్య ఉన్న విభేదాలు మరించి ఒక్కటయ్యాయి. సమ్మెకు సిద్దమయ్యాయి. నిర్ణయించిన విధంగానే సమ్మె నోటీసు ఇచ్చాయి. ఈ నెల 7వ తేదీ నుంచి సమ్మెకు దిగనున్నాయి. అయితే, ఇదే సమయంలో ప్రభుత్వం సైతం తమ వ్యహాలకు పదును పెట్టింది. రాష్ట్రంలో ఆర్దిక పరిస్థితులు..కరోనా వేళ జీతాల భారం ఎంత మేర చెల్లిస్తుందీ వివరించే విధంగా అడుగులు వేస్తోంది. కరోనా వేళ ఉద్యోగులు సమ్మెకు వెళ్లటం పైన ప్రజల్లో చర్చ జరిగేలా వ్యవహరిస్తోంది. ఉద్యోగులతో వారి అపోహాలు తొలిగించేందుకు ప్రభుత్వం మంత్రుల కమిటీ నియమించింది. కానీ, ఆ కమిటీ ముందుకు వెళ్లేందుకు వరుసగా రెండో రోజు తిరస్కరించారు. ప్రభుత్వం చర్చలకు పిలిచినా.. ఉద్యోగ సంఘాలు సమ్మె నోటీసు ఇచ్చినా...సమ్మెకు దిగినా... ఎన్ని రోజులు చేసినా..చివరకు పరిష్కారం కావాల్సింది ప్రభుత్వంతోనే. అదే ప్రభుత్వం పదే పదే చర్చలకు ఆహ్వానించిన సమయంలో వెళ్లి తమ వాదనలు వినిపించే అవకాశం ఉంది. కానీ, దానిని వదులుకోవటం ద్వారా ఉద్యోగ సంఘాల పైన ప్రతికూల ప్రభావం పడే అవకాశాలు ఉంటాయనే చర్చ సాగుతోంది.ఆర్దికంగా కేంద్రం - రాష్ట్ర ప్రభుత్వాలు కష్టాల్లో ఉన్నాయి. ఈ సమయంలో సమ్మె ప్రారంభిస్తారా... దిగినా ఎన్ని



రోజులు కొనసాగిస్తారు.. ప్రజల నుంచి ఎటువంటి అభిప్రాయం వ్యక్తం అవుతుందనేది ఆసక్త కర అంశాలుగా మారుతున్నాయి. ఇదే సమయంలో తమ కు ఏ రాజకీయ పార్టీ మద్దతు అవసరం లేదని ఉద్యోగ సంఘాల నేతలు చెబుతున్నారు. చిరవకు పరిష్కారం ప్రభుత్వం వద్దనే.. కానీ, ప్రభుత్వం మాత్రం ప్రతిపక్ష పార్టీలకు చెందిన మాజీ ఉద్యోగ సంఘాల నేతలు వీరిని రెచ్చగొడుతున్నారనే అభిప్రాయంతో ఉన్నట్లుగా ప్రచారం సాగుతోంది. టీడీపీ నేతల ట్రాప్ లో వీరు చిక్కుకున్నారనేది వారి అంతర్గత సంభాషణల్లో వ్యక్తం అవుతున్న అభిప్రాయం. కానీ, సీఎం జగన్ మాత్రం ఉద్యోగులు ఆందోళన చేసినా వారి(మిగతా 2లో..)

# నేడే బహుజన మాక్ అసెంబ్లీ....



విజయవాడ(ప్రజాపాలన ప్రతినిధి) : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి విజయవాడ బసవపున్నయ్య భవన్ లో నిర్వహిస్తున్న రెండవ బహుజన మాక్ అసెంబ్లీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మాక్ అసెంబ్లీ ఏర్పాట్లలో భాగంగా నిర్వహిస్తున్న వర్క్ షాప్ రెండవ రోజు మంగళవారం నాడు మంత్రుల బాధ్యతలు నిర్వర్తిస్తున్న బహుజన నాయకులు పలు అంశాలపై చర్చించి,మాక్ అసెంబ్లీ లో ప్రవేశ పెట్టాల్సిన పలు బిల్లులను సిద్ధం చేశారు. ముఖ్యమంత్రి గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న గూడూరి సీతామహాలక్ష్మీ, డిప్యూటీ సి ఎం.పరమ శివన్, నమ్మి అప్పారావు, మురళి కృష్ణ, గుంజి నరసింహారావు, ప్రతిపక్ష నాయకుడిగా రోలు లీడ్ చేయనున్న నారాయణ, పార్స్ ట్రెజరర్ గురుజాల శ్రీనివాస్ రావు లతో పాటు గా పలువురు బహుజన నాయకులు సమావేశం లో చర్చించి న బిల్లుల వివరాలిలా ఉన్నాయి. కులోన్మాదం ఎంత దారుణంగా ఉంటుందో ఉదహరించడానికి నాడు కారంచేడు ఘటనను ఉదాహరిస్తూ కుల రహిత సమాజ స్థాపనకు ,ఇతర కులాల వారిని వివాహం చేసుకున్న వారిని ప్రోత్సహించడానికి వారిని ఒక ప్రత్యేక కులంగా ఏర్పాటు చేయాలని(మిగతా 2లో..)

# గణతంత్ర వేడుకలకు ముస్తాబైన దేశ రాజధాని..

## మంచు దుప్పటిలో కొనసాగుతున్న పరేడ్ రిహార్సల్స్

ఢిల్లీ : రిపబ్లిక్ డే సమీపిస్తోంది..దేశ రాజధాని రిపబ్లిక్ డే రిహార్సల్స్ జరుగుతున్నాయి..ఢిల్లీలో ఎముకలు కొరికే చలిలో ఈ పరేడ్ రిహార్సల్స్ చేస్తూనే ఉన్నారు..వచ్చే బుధవారం జరగనున్న రిపబ్లికే డే దేశ రాజధాని ఢిల్లీ ముస్తాబవుతోంది..దేశ రాజధాని ఢిల్లీ గణతంత్ర వేడుకలకు ముస్తాబవుతోంది. అటు రిపబ్లిక్ డే పరేడ్ రిహార్సల్స్ కూడా జోరుగా సాగుతున్నాయి..ప్రత్యేక బలగాల బృందం, సీనియర్ ఇండియన్ ఆర్మీతో పాటె పారామిలటరీ సిబ్బంది కలిసి ప్రాక్టీస్ చేస్తున్నారు.. ఢిల్లీలో ఉష్ణోగ్రతలు పడిపోయి చలి పెరిగిన వెళ్ల లెక్క చేయకుండా రిహార్సల్స్ చేస్తున్నారు..ఈ సంవత్సరం గణతంత్ర దినోత్సవం దేశానికి స్వాతంత్ర్యం పొందిన 75వ సంవత్సరంలో భాగంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌గా జరుపుకుంటారు.

జనవరి 26న రాజ్‌పథ్‌లో జరిగే ప్రధాన రిపబ్లిక్ డే పెరేడ్, జనవరి 29న జరిగే "బీటింగ్ రిట్రీట్" వేడుకలో చాలా ప్రత్యేకతలున్నాయని చెబుతున్నారు. వేడుక ముగింపును సూచించే సాంప్రదాయ ఫ్లై-పాస్ట్‌లో 75 విమానాలు పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నాయి. వింటేజ్‌తో పాటు రాఫెల్, సుఖోయ్, జాగ్వార్, ఎంఐ-17, సారంగ్, అపాచీ, డకోటా వంటి ఆధునిక విమానాలను ప్రదర్శించనున్నారు. ఫ్లై-పాస్ట్ లో విమానాలు లేదా హెలికాప్టర్ల ద్వారా 15 వేర్వేరు రూపాలను



ప్రదర్శిస్తారు..

జనవరి 26న రాజ్‌పథ్‌లో జరిగే ప్రధాన రిపబ్లిక్ డే పెరేడ్, జనవరి 29న జరిగే "బీటింగ్ రిట్రీట్" వేడుకలో చాలా ప్రత్యేకతలున్నాయని చెబుతున్నారు. వేడుక ముగింపును సూచించే సాంప్రదాయ ఫ్లై- ఈ సారి కరోనా ఆంక్షల మధ్య రిపబ్లిక్ డే వేడుకలు జరగనున్నాయి..ఇక ప్రస్తుతం దేశంలో కరోనా మహమ్మారి ఉద్ధృతంగా వ్యాపిస్తుండడంతో, ఈసారి కూడా ఆంక్షల నడుమ రిపబ్లిక్ డే పరేడ్ నిర్వహించనున్నారు.(మిగతా 2లో..)

# ఏపీలో కొత్త జిల్లాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం



అమరావతి: ఏపీలో కొత్త జిల్లాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ప్రస్తుతం 13 జిల్లాలున్నాయి. ఈ సంఖ్యను పెంచాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో జిల్లాల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేసింది. మొత్తం 26 జిల్లాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా కొత్త జిల్లాల ఏర్పాటుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కొత్త జిల్లాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లోనే మంత్రుల నుంచి ప్రభుత్వం ఆమోదం తీసుకుంది. కొత్త జిల్లాల వివరాలను ఆన్‌లైన్‌లోనే సర్క్యులేట్ చేసింది. 1974 ఏపీ జిల్లాల(ఏర్పాటు) చట్టంలోని సెక్షన్-3(5) ప్రకారం కొత్త జిల్లాల ఏర్పాటును ప్రారంభించింది

# కేసినో వ్యవహారంపై ఉద్యమం చేస్తాం: సోము వీర్రాజు



కృష్ణా: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న గుడివాడ కేసినో వ్యవహారంపై ప్రజా ఉద్యమం చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు తెలిపారు. గుడివాడ వెళ్తున్న బీజేపీ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఉంగుటూరు పీఎస్‌కు వీర్రాజును తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కొడాలి నానికి తమను ఆపే దమ్ముందా అని ఆయన సవాల్ విసిరారు. పోలీసు, అధికార వ్యవస్థ దిగజారిపోయిందని ఆయన మండిపడ్డారు. రాజకీయ పార్టీలు ఐదేళ్లు మాత్రమే ఉంటాయనే విషయాన్ని పోలీసులు గుర్తించుకోవాలని ఆయన పోలీసులకు గుర్తు చేశారు.

# రాజకీయ పార్టీల ఉచిత వాగ్దానాలు

## కేంద్రం, ఈసికి సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ: ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు వాగ్దానాలు మామూలే. పలానాది ఉచితంగా ఇస్తామంటూ కూడా కొన్ని పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చుతాయి. ఈ అంశంపై ఇవాళ సుప్రీంకోర్టు సీరియస్ అయ్యింది. ఈ నేపథ్యంలోనే కేంద్రం, ఎన్నికల సంఘానికి నోటీసులు కూడా జారీ చేసింది. ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచిత వాగ్దానాలపై మార్గదర్శకాలను రూపొందించాలని తమ నోటీసుల్లో సుప్రీం పేర్కొన్నది. రెగ్యుల్ బడ్జెట్ కన్నా.. ఉచిత బడ్జెట్ హద్దులు దాటుతోందని చీఫ్ జస్టిస్ ఎన్వీ



రమణ అన్నారు. రాజకీయ పార్టీలు ప్రజా నిధులను దుర్వినియోగం చేస్తున్నారని బీజేపీ నేత అశ్వినీ ఉపాధ్యాయ కోర్టులో పిల్ దాఖలు చేశారు. ఆ కేసును ఎన్వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం ఇవాళ విచారించింది. జస్టిస్ ఏఎస్ బొప్పన్న, జస్టిస్ హిమా కోహ్లిలు కూడా ఈ బెంచ్లో ఉన్నారు. ఉచిత వాగ్దానాల అంశంపై గైడ్లెన్స్ను రూపొందించాలని ఇప్పటికే ఈసీని కోరినట్లు సీజే తెలిపారు. కానీ మా ఆదేశాల తర్వాత ఈసీ ఒకేసారి ఈ అంశంపై భేటీ అయ్యిందని, రాజకీయ పార్టీల అభిప్రాయాన్ని ఈసీ కోరిందని, కానీ ఆ తర్వాత ఏం జరిగిందో తమకు తెలియదని రమణ తెలిపారు. ఉచిత వాగ్దానాలు ఇచ్చి నేరవేర్చని పార్టీల గుర్తులను సీజ్ చేయాలని, ఆ పార్టీల గుర్తింపును రద్దు చేయాలని పిల్ లో కోరారు.




## బిసిల పట్ల ఇంత కక్ష ఎందుకు?

### బుద్దా వెంకన్న అరెస్టు దుర్మార్గం: కాశి



రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి : అధికారం చేపట్టిన నాటి నుండి ఇప్పటివరకు ఎస్సీలపై దాడులు చేసిన వైసీపి సర్కార్ ఇప్పుడు బిసి నేతలను టార్గెట్ చేస్తూ అక్రమ అరెస్టులు చేస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ అన్నారు. టిడిపి నేత బుద్దా వెంకన్న అక్రమ అరెస్టును ఆయన ఖండించారు.ప్రభుత్వ అసమర్థత, అవినీతిని ప్రశ్నించినా, గళమెత్తినా అక్రమ అరెస్టులు చేయిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు.2019లో ఎన్నికలు జరిగిన నాటి నుండి నేటి వరకు ఎక్కడా ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాక జరగడం లేదని,రాక్షస పాలన ఏ విధంగా ఉంటుందో నేడు కళ్ళారా చూస్తున్నామని అన్నారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కల్పించిన ప్రజాస్వామ్య వ్యవస్థను జగన్ సర్కార్ తుంగలోకి తొక్కుతుందని మండిపడ్డారు.ఎస్సీ, బిసిల ఓట్లతో గద్దెనెక్కిన జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎస్సీ,బిసిలే టార్గెట్ గా పరిపాలిస్తున్నారని మండిపడ్డారు.అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎస్సీ,బిసిలకు వైసిపి ప్రభుత్వం ఏమి చేసిందని ప్రశ్నించారు.నామమాత్రంగా పదవులు వేసినంత మాత్రాన బిసిలను ఉద్ధరించినట్లు కాదని నవీన్ అన్నారు.

## వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఏకైక పత్రిక ప్రజా పాలన: డిఎస్పీ నాగేశ్వరరెడ్డి



నందిగామ జనవరి 25 ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక డిఎస్పీ కార్యాలయం లో ప్రజా పాలన క్యాలెండర్ డి ఎస్పి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ జర్న లిజానికి మారుపేరు ప్రజాపాలన పత్రికఅన్నారు వాస్త వాన్ని కలం రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ ప త్రిక ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు

# నేడే బహుజన మాక్ అసెంబ్లీ....



(మొదటి పేజీ తరువాయి)

దానికి సమతా కులం అని నామకరణం చేయాలనే ప్రతిపాదన తో పాటుగా మహిళలకు ప్రతీ దానిలో సమ భాగస్వామ్యం ఇవ్వాలని , ముఖ్యంగా మహిళలకు 50% వాటా ఇవ్వాలని యువతకు స్కిల్ డెవలప్ మెంట్ వర్క్ షాప్ నిర్వహించాలని , బహుజనులకు ఇండస్ట్రియల్ బ్యాంకు ను ఏర్పాటు చేయాలని,ప్రమాదానికి గురైన బాధితులకు ప్రమాదం జరిగిన 48 గంటల్లో 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా అందేలా చూడాలని, గ్రామ గ్రామాన బహుజన శిశు సంక్షేమ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కె జి టు పి జి వరకు విద్యను ఉచితంగా అందించాలని మంత్రులు గా బాధ్యతలు నిర్వర్తించనున్న పలువురు బహుజన నాయకులు బిల్లులను సిద్ధం చేశారు. నేడు జరగబోయే బహుజన మాక్ అసెంబ్లీలో బహుజన నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పార్స్ సిడబ్ల్యూసి మెంబర్ గూడూరు సీతామహాలక్ష్మి పిలుపునిచ్చారు

## రాజమండ్రి రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి దుస్తులు పంపిణీ



రాజమండ్రి రూరల్ ప్రజాపాలన ప్రతినిధి : స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఇంచార్జి ఎంపీడీఓ కె. రత్న కుమారి ఆధ్వర్యంలో రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ సచివాలయ సిబ్బందికి దుస్తులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్, ఒమిక్రాన్ తో రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్ జగన్మోహన్ రెడ్డి ముందడుగు వేస్తున్నారన్నారని గుర్తు చేశారు.దీనిలో భాగంగానే గ్రామ సచివాలయ సిబ్బందికి యూనిఫాం అందజేశామన్నారు. ఉద్యోగులు కూడా ప్రజలకు మంచి సేవలు అందించాలని హితవు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాల పథకాలను అర్హులైన వారందరికీ అందేలా కృషి చేయడంతోపాటు ప్రభుత్వ పథకాలను సచివాలయ సిబ్బంది గ్రామ వలెంటర్లతో కలిసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.అనంతరం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలానికి దోమలు నియంత్రణకు ఫోగ్గింగ్ మెషీన్ ను అందిచడం జరిగిందని, ఈ కార్యక్రమంలో గ్రామ సిబ్బందికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఈఓ..పి. ర్.డి వాణి కుమార్ బ్రెహ్మ, సుపెరిటెండెంట్ సుబ్బారావు, ముస్లిమ్ సంచారజాతుల కార్పొరేషన్ డైరెక్టర్ షకీలా బేగం, త్రిసభ్య కమిటీ చైర్మన్ బొప్ప సుబ్బారావు,డైరెక్టర్ చీర రాజు, మాజీ ఛైర్మన్ కురుమల ఆంజనేయులు, పెయ్యాల రాజేష్ ,టి.వి.స్ నాయుడు, మేడి త్రిమూర్తులు, పిల్ల లక్ష్మణ్, బత్తిన అప్పారావు, చిర్ర గణేష్,బీధం రాజు గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రి టీడీపీ పార్లమెంట్ కమిటీ కార్యదర్శిగా బంగారు నాగేశ్వరరావు నియామకం



రాజమహేంద్రవరం : ప్రజాపాలన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ రాజమండ్రి పార్లమెంట్ కమిటీ కార్యదర్శిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బంగారు నాగేశ్వరరావు (ఎస్సీ సామాజిక వర్గం) నియమితులయ్యారు. ఈ మేరకు మాజీ మంత్రి, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ అధ్యక్షులు కెఎస్ జవహార్ నియామక పత్రాన్ని అందచేశారు. ఇదే కమిటీలో కార్యదర్శిగా ఉన్న కడితి జోగారావు మృతి చెందడంతో ఆయన స్థానంలో బంగారు నాగేశ్వరరావును నియమించినట్టు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ అని చెప్పడంలో అతిశయోక్తి లేదని, అందుకే రాజమండ్రి తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి పదవిని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాగేశ్వరరావుకు కేటాయించడం జరిగిందని జవహర్ వివరించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ అన్ని కులాలు, వర్గాల ప్రజలను సమానంగా చూస్తూ, పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు లభిస్తుంది అనేందుకు ఇదే నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాజమండ్రి పార్లమెంట్ కమిటీలో స్థానం కల్పించిన పార్టీ పెద్దల నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. తనకు పదవి ఇచ్చిన రాజమండ్రి పార్లమెంట్ కమిటీ అధ్యక్షులు జవహర్కు, తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)కు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, నిబంధనలకు లోబడి పని చేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## ఉద్యోగులు తొందర పడ్డారా.. పంతానికి పోతున్నారా..?

(మొదటి పేజీ తరువాయి)

పైన ఎటువంటి చర్యలు వద్దని స్పష్టం చేస్తున్నారు. అదే సమయంలో ఒత్తిడికి లొంగే అవకాశం లేదని చెబుతున్నారు. ఇదే సమయంలో వార్డు వాలంటీర్ వ్యవస్థ వచ్చిన తరువాత.. ఆన్ లైన్ ద్వారానే ప్రభుత్వ సేవలు అందుతున్న సమయంలో ఉద్యోగులు సమ్మె చేస్తే.. ప్రభుత్వం పైన ఏ మేర ప్రభావం ఉంటుందనేది వేచి చూడాల్సిన అంశం. ఖచ్చితంగా ఉద్యోగులు సమ్మె చేస్తే ఆ ప్రభావం ఉన్నా.. ప్రభుత్వం సైతం ఇదే సమ్మెకు దిగటాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటే సమస్య జిఠిలం అయ్యే పరిస్థితులు ఏర్పడుతాయని కొందరు విశ్లేషిస్తున్నారు. గత సమ్మెల ముగింపు గుర్తు చేస్తూ ఉద్యోగులు సమ్మె నోటీసు ఇచ్చినా.. చర్చలకు వెళ్లటం సరైన విధానంగా సూచిస్తున్నారు. గతంలో కొందరు ఉద్యోగ సంఘాల నేతలు తమ ఓట్ల బలం.. ప్రభుత్వాన్ని శాసించే స్థాయిలో ఉంటుందనే విధంగా చేసిన వ్యాఖ్యలతోనే వారి ధీమా ఏంటనేది స్పష్టం అయిందని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. కానీ, ఇదే సమయంలో తెలంగాణలో.. గతంలో సమైక్య రాష్ట్రం కోసం చేసిన సమ్మె ముగింపు సందర్భాలను సైతం వారు ప్రస్తావిస్తున్నారు. చర్చల సమయంలో కొన్ని ఉద్యోగుల అనుకూల నిర్ణయాలు తీసుకున్నారు. ఇప్పుడు.. జీవోల జారీ తరువాత ఉద్యోగులకు భారీ నష్టం జరుగుతోందని ఉద్యోగ సంఘాల నేతలు చెబుతున్నారు. జీతాలు తగ్గవని ప్రభుత్వం చెబుతున్న దాంట్లో వాస్తవం ఉన్నా... వారికి దక్కాల్సిన ప్రయోజనాలు నష్టపోతున్నామనే ఉద్యోగుల వాదనలోనూ నిజం ఉంది.

పరిష్కారం దొరికేదెలా...

ఎన్నాళ్లిలా దీనికి చర్చల ద్వారానే పరిష్కారం లభించాలి. కానీ, రెండు పక్షాల వైపు రాజకీయ పార్టీల తరహాలో వ్యూహాలు..పంతాలు..పట్టింపులకు వెళ్లటం ద్వారా రాష్ట్రానికి మరింత నష్టం తప్పదనే అభిప్రాయం ఉండవల్లి లాంటి వారు వ్యక్తం చేస్తున్నారు. రెండవ రోజు మంత్రులు సచివాలయంలో ఉద్యోగుల కోసం వేచి చూడటం.. ఉద్యోగులు చర్చలకు వెళ్లకపోవటం..జీవోలను రద్దు చేస్తనే వెళ్తామని చెప్పటం..లేఖ ద్వారా తమ అభిప్రాయం చెప్పటం..ఇటువంటి వాటి ద్వారా సమస్య జటిలం అవుతుందని భావిస్తున్న వారు ఉన్నారు. దీంతో...ఈ సమస్యకు పరిష్కారం ఏ విధంగా లభిస్తుందనేది వేచి చూడాల్సిందే.

## గణతంత్ర వేడుకలకు ముస్తాబైన దేశ రాజధాని..

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీలో కొవిడ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పరేడ్‌కు కేవలం 24 వేల మందినే అనుమతించనున్నారు. వారిలో 19 వేల మంది ఆహ్వానితులు కాగా, మిగిలిన వారు ప్రజలు. ప్రజలు టికెట్లు కొనుక్కొని రిపబ్లిక్ డే వేడుకలకు హాజరు కావాల్సి ఉంటుంది.

దేశ రాజధానిలో ఉదయం వేళ విపరీతంగా మంచు కురుస్తుండడంతో అరగంట ఆలస్యంగా 10.30 గంటలకు పరేడ్ ప్రారంభం కానుంది. తద్వారా ప్రజలు సైనిక విన్యాసాలను, శకటాలను స్పష్టంగా వీక్షించే అవకాశం ఉంటుందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది..

రిపబ్లిక్ డే పరేడ్ నిర్వహించే రాజ్‌పథ్‌లో 10 భారీ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నారు..గతేడాది కూడా కరోనా చెలరేగడంతో 25 వేల మందితో రిపబ్లిక్ డే పరేడ్ నిర్వహించారు..రిపబ్లిక్ డే పెరేడ్, జనవరి 29న జరిగే "బీటింగ్ రిట్రీట్" వేడుకలో చాలా ప్రత్యేకతలున్నాయని చెబుతున్నారు.

## రెవెన్యూ ల్యాండ్ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట. ప్రజా పాలన :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో రెవిన్యూ లాండ్ సర్వే కార్యక్రమాన్ని రొంపిచర్ల మండలంలోని తురుమెళ్ళ గ్రామంలో ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి .రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ లాండ్ సర్వే కార్యక్రమం నరసరావుపేట నియోజక వర్గంలో ప్రారంభమైనది. రెండో విడతలో భాగంగా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతులు మీదగా రొంపిచర్ల మండలంలోని తురిమెళ్ల గ్రామంలోని ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సంధర్భంగా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు మాట్లాడుతూ.. రైతులకు మేలు చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం రు. 2 వేల కోట్లు ఖర్చు చేసి.. పూర్తి ఉచితంగా భూములు సర్వే చేయడం జరుగుతుంది అన్నారు,దీని ద్వారా రాష్ట్రంలో భూములన్ని ఆన్లైన్ లో పొందుపరచడం జరుగుతుంది అన్నారు.లిఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం వెంకట్రావ్ ,జడ్పిటిసి పిల్లి ఓబుల్ రెడ్డి ,మండల అధ్యక్షులు పచ్చవ రవి , మండల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## దొంగిలించబడిన 2 లక్షల50వేలరూపాయలసొత్తును సిఐ కనకారావు ఆధ్వర్యంలోరికవరీ చేసినపోలీసులు

నందిగామ జనవరి 25 ప్రజాపాలన ప్రతినిధి:కృష్ణాజి ల్లా సూపర్నెంట్ ఆఫ్ పోలీస్ సిద్ధార్థ కౌశల్ ఉత్తర్వులు మేరకు డి.ఎస్.పి నాగేశ్వర్ రెడ్డి సిఐ కనకారావు ఆ ధ్వర్యంలో ఆధ్వర్యంలో ఎస్సైలు సురేష్ ఎం పండు దొర వారి బృందాల ద్వారా దొంగతనాలకు పాల్పడిన టువంటి బాల నేరస్తులు ఎనిమిదో తరగతి చదువు తున్న టువంటి పిల్లలు కాకాని నగర్ లోని నల్లాని శ్రీని వాసరావు ఇంట్లోబంగారు ఉంగరాలు,గొలుసు తది తర ఆభరణాలు ఈనెల 22వ తారీఖున దొంగిలింప బడ్డవి శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా బృందాలుగా ఏర్పడి కానిస్టేబుల్ గోపాల్ ఆర్ నవీన్ సర్వతో కేసును చేదించి రికవరీ చేశారు ఈ సందర్భంగా సిఐ కనకారావుమాట్లాడుతూ ఈ కేసును అత్యం త త్వరగా చేధించడానికి సహకరించిన అటువంటి ఎ స్సైలు మరియు ప్రత్యేకంగా కానిస్టేబుల్ గోపాల్ నవీ న్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి వారికి ఈ సందర్భం గా రివార్డ్ లు అందజేశారు

# కరోనా మూడవ దశను ఎదుర్కునేందుకు సర్వం సిద్ధం

నరసాపురం, జనవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి) : కరోనా వైరస్ వ్యాప్తిని నియంత్రించేందుకు మునిసిపల్, రెవెన్యూ, ఎంపీడీవో, పోలీస్, వైద్యశాఖ, పంచాయతీ రాజ్ తదితరశాఖల అధికారులతో శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు మంగళవారం తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కరోనా మూడవదశ ఒమిక్రాన్ కేసులు నమోదుకావడం మొదలైందని అన్నారు. కరోనా మూడవ దశని ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం సంసిద్ధంగా ఉందని గతంలో మొదటి, రెండవ దశలను ఏవిధంగా ఎదుర్కొన్నామో అదేస్ఫూర్తితో ఈ మూడవ దశను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని పక్కా ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు వెళ్లుతుందని శాసనసభ్యులు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంగణంలో ఆక్సిజన్ ప్లాంటును,100 బెడ్లు కరోనా పేషెంట్లకు చికిత్స చేసేందుకు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. రుస్తుంబాద లేసుపార్క్ ను, టిటిడి కళ్యాణ మండపంను కోవిడ్ కేర్ సెంటర్లుగా మార్చి సుమారు 100 బెడ్లను పేషెంట్లకోసం ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులలో సూర్య హాస్పిటల్, తులసి హాస్పిటల్, జానకి హాస్పిటల్, విజయ హాస్పిటల్ లలో 180 బెడ్లను పేషంట్లకోసం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నర్సాపురం అర్బన్ సి.హెచ్.సి, నర్సాపురం రూరల్ తూర్పుతాళ్ళు, లింగబోయినచర్ల గ్రామాల్లో ఉన్న పి.హెచ్.సి, మొగల్తూరు పి.హెచ్.సిలలో కోవిడ్ పరీక్షలు నిరంతరం జరుగుతూనే ఉంటాయని అయన అన్నారు. మంగళవారం నుంచి మూడు రోజులపాటు నియోజకవర్గంలో డోర్ టు డోర్ ఫీవర్ సర్వే చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా ప్రజలు గమనించవలసింది కరోనా మూడవ దశ ఓమిక్రాన్ చిన్ని చిన్ని లక్షణాలు వచ్చి తగ్గిపోతుందని ప్రాణాపాయ పరిస్థితులు చాలా తక్కువ ఉంటాయని అయన తెలిపారు. ఎవరైనా ఒమిక్రాన్ లక్షణాలతో బాధపడుతున్నవారు ఉంటే వెంటనే పరీక్ష చేయించుకొని ప్రభుత్వం ఇచ్చే కోవిడ్ కిట్లను తీసుకొని ఇంటివద్దనే తగు జాగ్రత్తలు తీసుకొని చికిత్స చేసుకోవచ్చని ప్రజలు భయం, ఆందోళన చెందవలసిన అవసరంలేదని శాసనసభ్యులు స్పష్టంచేశారు. కరోనా వ్యాధితో ఎక్కువగా ఇబ్బందులు పడుతున్న వారికి చికిత్స చేసేందుకు ఆస్పత్రి



యంత్రాంగం సిద్ధంగా ఉన్నాయని అన్నారు. గతంలో ఆక్సిజన్ ఇబ్బందులు తలెత్తడంవల్ల పేషెంట్లను ఏలూరుకు తరలించేవారని ప్రస్తుతం ఆఇబ్బందులు లేకుండా నరసాపురం గవర్నమెంట్ హాస్పిటల్లో ఆక్సిజన్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని శాసనసభ్యులు అన్నారు. సంక్రాంతి పండుగ సమయంలో ఇతర రాష్ట్రాలు, జిల్లాలనుంచి ఎక్కువ సంఖ్యలో ప్రజలు మన జిల్లాకు వచ్చారని అందువల్ల ఇప్పుడు కేసులు నమోదు సంఖ్య పెరుగుతుందని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీవెంకటరమణ జయరాజు, జడ్పిటిసి బొక్కా రాధాకృష్ణ, దొంగ మురళీకృష్ణ, బర్రి శంకర్, కడలి రాంబాబు, కే పెద్దిరాజు, డిప్యూటీ డిఎంఅండ్హెచ్ఓ వి ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీనివాస్, తహసీల్దార్లు షేక్ హుస్సేన్, కందుల బాజీ సత్యనారాయణ, ఎంపీడీవోలు డాక్టర్ ఆర్ సి ఆనంద్ కుమార్, శివప్రసాద్ యాదవ్, నర్సాపురం రూరల్ ఎస్సై ప్రేమ్ కుమార్ సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం జగన్ ను విమర్శిస్తే ...

# చూస్తూ ఊరుకునే ప్రసక్తే ఉండదు

### కొడాలిని అల్లరి చేయాలనుకుంటే ప్రజలే బుద్ధి చెబుతారు

### గుడివాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా బాబ్జి



గుడివాడ, జనవరి 25: సీఎం జగన్మోహనరెడ్డిని విమర్శిస్తే రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చూస్తూ ఊరుకునే పరిస్థితి ఉండదని, మంత్రి కొడాలి నానిని అల్లరి చేయాలనుకుంటే గుడివాడ నియోజకవర్గ ప్రజలే వారికి బుద్ధి చెబుతారని గుడివాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా బాబ్జి హెచ్చరించారు. మంగళవారం గుడివాడ లింగవరం రోడ్డులోని కే కన్వెన్షన్లో ఆయన మీడియాతో మాట్లాడారు. గుడివాడ నియోజకవర్గంపై గత వారం రోజులుగా టీడీపీ, దాని తోక పార్టీలు దుష్ప్రచారాన్ని కొనసాగిస్తున్నాయని మండిపడ్డారు. నిజ నిర్ధారణ కమిటీ పేరుతో కొద్ది రోజుల కిందట గుడివాడ పట్టణానికి వచ్చి నానా యాగీ చేసి అవమానాలు, ప్రజల చీత్కారాలకు గురయ్యారన్నారు. టీడీపీకి తోక పార్టీగా ఉన్న బీజేపీకి అధ్యక్షుడు సోము వీర్రాజు గుడివాడ వచ్చి సంక్రాంతి సంబరాలు అంటే గుడివాడ ప్రజలకు వివరిస్తానని అంటున్నాడన్నారు. సోము వీర్రాజు చెబితేనే గుడివాడ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి సంబరాల గురించి తెలుస్తుందని ఎద్దేవా చేశారు. సంస్కృతికి, సాంప్రదాయాలకు నిలయం గుడివాడ నియోజకవర్గమని అన్నారు. గత ఐదేళ్ళుగా మంత్రి కొడాలి నాని, ఆయన సోదరుడు కొడాలి చిన్ని ఆధ్వర్యంలో గుడివాడలో జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్లబండ లాగుడు పోటీలను నిర్వహిస్తూ పశు పోషకులను ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర నలుమూలల నుండి లక్ష మందికి పైగా పశు పోషకులు, రైతులు, ప్రజలు విచ్చేసి ఈ పోటీలను ప్రత్యక్షంగా వీక్షిస్తున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ ఏడాది కూడా సంక్రాంతి సంబరాలు జరిగాయని, ఈసారి టీడీపీ, తోక పార్టీలు ఎందుకు రాద్ధాంతం చేస్తున్నాయో అర్ధం కావడం లేదన్నారు. ఏమీ జరగకపోయినా చీర్ గర్ల్స్ వచ్చారని ఇప్పుడు చీర్ బాయ్స్ వస్తున్నారన్నారు. పేరుకు సోము వీర్రాజు బీజేపీ అధ్యక్షుడని, టీడీపీకి బీ బ్యాచ్ గా పనిచేస్తున్నాడన్నారు. కర్నూలులో టీజీ వెంకటేష్, కడపలో సీఎం రమేష్, కృష్ణాజిల్లాలో సుజనాచౌదరిలు టీడీపీ ఏజెంట్లుగా బీజేపీలో పనిచేస్తున్నారని, వీరు ఏ సమావేశాలకు రమ్మంటే వాటికి సోము వీర్రాజు హాజరవుతున్నారన్నారు. గుడివాడ నియోజకవర్గంలో ఏం జరిగిందని సోము వీర్రాజు యాగీ చేస్తున్నాడని ప్రశ్నించారు. మంత్రి కొడాలి నాని పేరు చెబితే గుడివాడ నియోజకవర్గం గుర్తుకు వస్తుందని, అటువంటి నియోజకవర్గంలో ఎవరూ రెండుసార్లు మించి ఎమ్మెల్యేగా ఎన్నిక కాలేదన్నారు. మంత్రి కొడాలి నాని వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలుస్తూ వస్తున్నారని, ఆయన వద్దనుకునే వరకు గెలుస్తూనే ఉంటారన్నారు. మంత్రి కొడాలి నానిని ఓడించే దమ్ము, సత్తా ఉన్న నాయకుడు లేడని చెప్పారు. గుడివాడ నియోజకవర్గాన్ని అల్లరి చేస్తున్న కార్యక్రమాలను సమర్ధవంతంగా తిప్పికొడతామన్నారు. మంత్రి కొడాలి నానిని ఏదో చేస్తానని బుద్ధా వెంకన్న ప్రగల్భాలు పలుకుతున్నాడని మండిపడ్డారు. దమ్ముంటే గుడివాడ వచ్చి కే కన్వెన్షన్ గేటును తాకి తిరిగి వెళ్ళగలరా అని అన్నారు. మంత్రి కొడాలి నానిపై దుష్ప్రచారాన్ని ఆపకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. మంత్రి కొడాలి నానిని రాజకీయంగా ఎదుర్కోవాలని, అలా కాకుండా అల్లరి చేస్తే ప్రజల నుండి వ్యతిరేకత వస్తుందన్న ఆలోచన నుండి బయటకు రావాలన్నారు. గుడివాడ నియోజకవర్గ ప్రజలు మంత్రి కొడాలి నాని వెన్నంటే ఉంటారని, గత 30 ఏళ్ళుగా నియోజకవర్గంలో ఏ ఒక్కరినీ ఇబ్బంది పెట్టలేదన్నారు. మంత్రి కొడాలి నాని సంస్కారం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని అడపా బాబ్జి అన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్విక్టర్, నాయకులు పాలడుగు రాంప్రసాద్, లోయ రాజేష్, తోట నాగరాజు, గూడపాటి వెంకటేశ్వరరావు, వెంపటి సైమన్, చింతల భాస్కరరావు, కొంకితల ఆంజనేయప్రసాద్, రేమల్లి పసి, మేకల సత్యనారాయణ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### క్యూఎస్ ర్యాంకింగ్స్‌పై విజ్ఞాన్‌లో ప్రత్యేక సెమినార్



పొన్నూరు జనవరి25 (ప్రజా పాలన ప్రతినిధి) :చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఐక్యూఏసీ ఆధ్వర్యంలో సోమవారం క్యూఎస్ ర్యాంకింగ్ అండ్ ఐ-గేజ్ అక్రిడిటేషన్ అంశంపై వర్చువల్ విధానంలో ప్రత్యేక సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించామని యూనివర్సిటీ ఇంచార్జి వైస్ చాన్స్‌లర్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్ తెలిపారు. వర్చువల్ విధానంలో ఏర్పాటు చేసిన ఈ సెమినార్ కార్యకమానికి ముఖ్య అతిథిగా హాజరైన క్లైంట్ రిలేషన్స్ క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ డైరక్టర్ సచిన్ కుమార్ మాట్లాడుతూ క్యూఎస్ ర్యాంకింగ్స్ సాధించాలనే విద్యాసంస్థలకు అకడమిక్ రెపుటేషన్‌తో పాటు ఎంప్లాయర్ రెపుటేషన్ బాగా ఉండాలన్నారు. విద్యాసంస్థలో విద్యార్థుల నిష్పత్తికి తగ్గట్లుగా అధ్యాపకులు అందుబాటులో ఉండాలన్నారు. ప్రసిద్ధి చెందిన స్కూపస్ జర్నల్స్‌లో పరిశోధన పేపర్లు ప్రచురించడంతో పాటు అధ్యాపకుల సైటేషన్స్ ఎక్కువగా ఉండాలన్నారు. విద్యాసంస్థలో ఇంటర్నేషనల్ ఫ్యాకల్టీతో పాటు ఇంటర్నేషనల్ విద్యార్థులు కూడా సరైన నిష్పత్తిలో ఉండాలని తెలిపారు. వీటితో పాటు వీలైనంత మంది విద్యార్థులను వివిధ దేశాలకు చెందిన యూనివర్సిటీలతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుని స్టూడెంట్ ఎక్స్‌చేంజ్ ప్రోగ్రామ్స్‌ను నిర్వహించాలన్నారు.

### మున్సిపల్ కార్మికులకు డస్ట్ బిన్‌లు ,సామాగ్రి పంపిణీ



పొన్నూరు జనవరి25 (ప్రజాపాలన ప్రతినిధి) : పొన్నూరు మున్సిపల్ కార్మికులకు మంగళవారం డస్ట్ బిన్ లతో పాటు పారిశుద్ధ్య సామాగ్రిని మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాధ, ఎన్విరాన్మెంట్ అధికారి గౌతమి తో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్ పాల్గొని డస్ట్ బిన్ లు పంపిణీ చేశారు. అనంతరం కమిషనర్ రాధా మాట్లాడుతూ జగనన్న స్వచ్ఛ సంకల్పం నూరు శాతం అమలయ్యేలా గా కార్మికులు పనిచేయాలని ఆమె సూచించారు అన్ని వార్డుల్లో నూరు శాతం పారిశుద్ధ్యాన్ని అమలు చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రజా పాలన క్యాలెండర్ను ఆవిష్కరించిన సిఐ నాగేంద్రకుమార్



కంచికచర్ల జనవరి 25 ప్రజాపాలన ప్రతినిధి స్థానిక సి ఐకార్యాలయంలో సీఐ నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ప్రజాపాలన క్యాలెండర్ ఆవిష్కరించారు ఈ సంద ర్భంగా సిఐ మాట్లాడుతూ వాస్తవాన్ని ప్రజల్లోకి తీసు కెళ్లడానికి ఈ పత్రిక బాగా ఉపయోగపడుతుందని ని జాన్ని నిర్భయంగారాస్తుందని దేనికి తలొగ్గదని కొని యాడారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాధ వరావు రహీం అధినేత రత్నరాజు తదితరులు పాల్గొ న్నారు.

### వి .ఏ .ఏ. ల సామర్థ్యంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం



పొన్నూరు జనవరి25 (ప్రజా పాలన ప్రతినిధి) :మండల పరిధి ములుకుదురు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వి ఏ ఏ ల సామర్థ్యం పెంపు పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది.. ఎఫ్ టి సి డి డి ఎ సైంటిస్ట్ శివ నారాయణ స్థానిక ఏ డి ఏ హెచ్. తిరుమల దేవి తో పాటు నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.. కార్యక్రమంలో ఏడిఏ సిహెచ్ తిరుమల దేవి మాట్లాడుతూ రబీ పంటలకు తీసుకోవలసిన వివిధ వ్యవసాయ సూచనలను ఆమె వివరించారు. అలాగే సి మం సి గ్రూపు సభ్యులు మార్చి నెలాఖరులో యాంత్రీకరణకు సంబంధించిన యంత్ర పరికరాలు వివిధ బ్యాంకుల ద్వారా తీసుకోవాలని సూచించారు. ఎఫ్ టి సి డి డి ఏ శివ కుమార్ మాట్లాడుతూ మొక్కజొన్న లో వచ్చు మొవ్వ పురుగు నివారణకు 10 ,15 రోజుల్లో ప్రో క్లమ్ 250 గ్రాములు 2.5 ఎకరాలకు పిచికారి చేసి వాడాలని ఆమె సూచించారు. వివిధ వ్యవసాయ సూచనలను రైతులకు వివరించారు. డాక్టర్ శివ నారాయణ మాట్లాడుతూ తూ.గో భాస్వరం లోపం లేకుండా అపరాల ను కాపాడుకునే వివిధ అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపీ ఈవో, ఏ ఈ ఓ లు రైతులు పాల్గొన్నారు.

### బొప్పన కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్



విజయవాడ జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి:వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు బొ ప్పన భవ కుమార్ జన్మదినం సందర్భంగా శాసనమం డలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ విజయ వాడలోని వారి నివాసంలో ఆయనను మ ర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జ న్మదిన శు భాకాంక్షలు తెలిపినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసే వ్యక్తి ,మంచి మనసున్న వ్యక్తి బొప్పన భవ కు మార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను పొందాల ని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

### ప్రజాపాలన క్యాలెండర్ ఆవిష్కరించిన స్థానిక సీఐ కనకారావు



నందిగామ జనవరి 25 ప్రజాపాలన ప్రతినిధి స్థానిక పోలీస్ స్టేషన్లో 2022 సంవత్సరపు ప్రజాపాలన స్నేహ టీవీ క్యాలెండర్ సిఐ కనకారావు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన పే పర్ వాస్తవాలను ప్రజల్లోకి తీసుకు రావటానికి బాగా ఉపయోగపడుతుందని కచ్చితంగా ఉన్నటువంటి వా ర్తను రాయటంలో వెనుకాడబోదని ఈ సందర్భంగా తెలిపారు నిజాలను ప్రజలకు చేరవేయడంలో ప్రజా పాలన ముందు ఉంటుందని ఈ సందర్భంగా తెలియ జేశారు ఈ కార్యక్రమంలో ప్రజాపాలనఅధినేత రత్న రాజు రిపోర్టర్స్ మాధవరావు రహీం తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళల ఆశాజ్యోతి ఈబీసీ నేస్తం



నరసాపురం, జనవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి) : అగ్రవర్ణ పేద మహిళల ఆశాజ్యోతి ఈబీసీ నేస్తం పథకమని శాసనసభ్యులు ముదునూరి. ప్రసాదరాజు అన్నారు. నరసాపురం నియోజకవర్గంలో అగ్రవర్ణ పేద మహిళలకు వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకంక్రింద 499 మంది లబ్ధిదారులకు సుమారు 74 లక్షల 85 వేల రూపాయలు, నర్సాపురం రూరల్లో 146 మంది లబ్ధిదారులకు రూ. 21లక్షల 90వేలు రూపాయలు, నరసాపురం అర్బన్లో 201 మంది లబ్ధిదారులకు 30 లక్షల 15 వేల రూపాయలు, మొగల్తూరు మండలంలో 152 మంది లబ్ధిదారులకు 22 లక్షల 80 వేల రూపాయలను వారి బ్యాంకు ఖాతాలలో జమచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మంగళవారం శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు తన కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో ఈబిసి నేస్తం పథకంను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్తను అందించిందని మంగళవారం వైఎస్ఆర్ ఈబీసీ నేస్తం పథకాన్ని ముఖ్యమంత్రి జగన్ ఆయన క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల్లోని 45 నుంచి 60 ఏళ్ల మధ్య గల మహిళలకు ఆర్థిక స్వావలంబన అందించాలనే ఉద్దేశంతో ఈపథకం ద్వారా ఏటా మహిళలకు రూ.15 వేలు నగదును అందిస్తున్నారని రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసీ సామాజిక వర్గాలకు చెందిన మహిళలకు రూ.15 వేల నగదును వారి ఖాతాల్లోనే నేరుగా జమ చేయనున్నారు. వైఎస్ఆర్ ఈబీసీ నేస్తం పథకం కింద మూడేళ్ల పాటు రూ.45 వేల ఆర్థిక చేయూతను ప్రభుత్వం అందించనుందని , ఈ పథకం ద్వారా 3,92,674 మంది మహిళలు లబ్ది పొందుతారని, వైఎస్ఆర్ ఈబీసీ నేస్తం పథకం కోసం ప్రభుత్వం రూ.589 కోట్లు ఖర్చు పెడుతుందని శాసనసభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ జయరాజు, జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, దొంగ మురళికృష్ణ, బర్రి శంకర్, కడలి రాంబాబు, కే. పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా నాయకులు ఎంపీ మార్గాని కోలుకోవాలని వై.సి.పి శ్రేణుల పూజలు

**101 కొబ్బరికాయలు కొట్టిన టీ.కే,కొర్నాని అనుయాదవ్**



రాజమండ్రి సిటీ, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా బారిన పడిన రాజమహేంద్రవరం ఎంపీ, వైఎస్ఆర్సిపి చీఫ్ విప్ మార్గాని భరత్ రామ్ త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షిస్తూ స్థానిక పుష్కరాల రేవు వద్దనున్న పెద్ద ఆంజనేయ స్వామి మఠంలో వైఎస్ఆర్సిపి నాయకులు పూజలు నిర్వహించారు. వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ బీ.సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొర్నాని అనుయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకుడు,రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ టీ.కే విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆంజనేయ స్వామికి తమలపాకులతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 101 కొబ్బరికాయలు కొట్టి మార్గాని భరత్రామ్ తిరిగి క్షేమంగా ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టేలా చూడాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందచేసేందుకు కృషిచేస్తున్న భరత్ రామ్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి త్వరలోనే వస్తారని పేర్కొన్నారు. ఈ కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వీడిపోవాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆ ఆంజనేయ స్వామి దయతో భరత్ రామ్ తిరిగి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 26, జనవరి 2022


## పగటికలల్లో ప్రతిపక్షాలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జనాకర్షణ రోజురోజుకూ పెరుగుతోందని, కేంద్రప్రభుత్వం మొత్తం పనితీరు పట్ల దాదాపు 59 శాతం ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఇండియా టుడే తన తాజా 'మూడ్ ఆఫ్ ద నేషన్' సర్వేలో తెలిపింది. మోదీ వ్యక్తిగత ఆకర్షణ 62 శాతం మేరకు చేరుకుందని చెప్పిన ఇండియా టుడే కనుచూపుమేరలో మోదీని ఢీకొనదగ్గ రాజకీయనాయకుడు ఈ దేశంలో లేరని స్పష్టం చేసింది. మోదీయే దేశ నాయకుడుగా కొనసాగాలని దేశంలో 52.5 శాతం జనం కోరుకుంటుండగా, రాహుల్ గాంధీ దేశ నేత కావాలని కేవలం 6.8 శాతం మాత్రమే కోరుకుంటున్నారని ఇండియా టుడే తెలిపింది. దేశంలో ప్రధాన నేతలందరి ఆకర్షణ కట్టకలుపుకున్నా మోదీకి దీటు రాలేరని ఆ సర్వే వెల్లడించింది. దేశంలో సమస్యలు, సవాళ్లు లేవని కాదు, కాని ఎన్ని సమస్యలున్నా, ఎన్ని సవాళ్లు ఎదురైనా నరేంద్రమోదీ అధికారంలో ఉంటేనే దేశం ఈ సమస్యలను, సవాళ్లను అధిగమిస్తుందని ప్రజలు గాఢంగా విశ్వసిస్తున్నారని 'ఇండియా టుడే' తెలిపింది.దేశంలో కరోనా మూలంగా ప్రజలు అష్టకష్టాలు పడి ఉండవచ్చు కాని నిత్యం భరోసా కల్పిస్తూ, దేశంలోని ముఖ్యమంత్రులకు సరైన సారథ్యం అందిస్తూ దేశంలో వయోజన జనాభాలో 97శాతం మంది టీకాలు తీసుకునేలా చేసిన మోదీ నాయకత్వం ప్రజలను ఆయనవైపు మొగ్గేలా చేసింది. అనేక సవాళ్ల మధ్య ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించగల సామర్థ్యం మోదీ ప్రభుత్వానికి ఉన్నదని ఆయన ఎప్పటికప్పుడు తీసుకుంటున్న చర్యలు ఫలితాల నివ్వడం వారిని విశ్వసించేలా చేసింది. ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు కేటాయిస్తున్న నిధులు ప్రజలకు చేరకుండా కొల్లగొట్టే మధ్యదళారులు అదృశ్యం కావడం, నేరుగా తమ ఖాతాల్లో డబ్బులు చేరడంతో దేశంలో అవినీతిరహిత సమాజాన్ని అందించేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారని వారిని ప్రగాఢంగా నమ్మేలా చేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే 'మోదీ హై తో ముమ్కిన్ హై' (మోదీ ఉంటే సాధ్యం) అన్న నినాదాన్ని ఈ దేశ ప్రజలు బలంగా నమ్ముతున్నందువల్లే ఆయనకు తిరుగులేకుండా పోయిందని ఇండియా టుడే సర్వేలో స్పష్టమయింది.భారత ప్రజల హృదయాల్లో క్రమంగా స్థిరపడేందుకు, కాంగ్రెస్ పార్టీ బూటకత్వాన్ని, ప్రజాద్రోహాన్ని బట్టబయలు చేసేందుకు బిజెపి ఎన్నో పోరాటాలు చేయవలిసి వచ్చింది. ఈ పోరాటాల గురించి బిజెపి జాతీయ నాయకుడు, కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్ ఆర్థికవేత్త ఇలా పట్నాయక్‌తో కలిసి రచించిన 'ద రైజ్ ఆఫ్ బిజెపి- ద మేకింగ్ ఆఫ్ ద వరల్డ్ లార్జెస్ట్ పార్టీ' పుస్తకంలో సమగ్రంగా ఒక సైద్ధాంతిక కోణంలో వివరించారు. బిజెపి ఉత్థానాన్ని ఆయన మూడు ఘట్టాలుగా వివరించారు. ఒకటి బిజెపి ఆవిర్భావానికి ముందు జనసంఘ్‌గా ఉన్నప్పటి దశ. రెండవది, 1980 ఏప్రిల్‌లో భారతీయ జనతా పార్టీగా ఆవిర్భవించిన దశ. అయితే మూడవది 2004 తర్వాత నరేంద్రమోదీ జాతీయస్థాయిలో రంగప్రవేశం చేసిన తర్వాత పూర్తి మెజారిటీ సాధించి దేశమంతటా విస్తరించేందుకు ఉరకలు వేస్తున్న దశ. జనసంఘ్‌గా ఉన్నప్పుడు ఆ సంస్థలో 16 లక్షల మంది సభ్యులు ఉండేవారు. 1980లో బిజెపి ఏర్పడిన తర్వాత జనంలో ఉత్సాహం ఏర్పడి ఈ సంఖ్య 25 లక్షల మందికి పెరిగింది. అటల్ బిహారీ వాజపేయి ప్రధానమంత్రి అయ్యే నాటికి 1998లో బిజెపి సభ్యత్వం 1.81 కోట్లకు చేరుకుంది. 2000 సంవత్సరంలో నాగపూర్‌లో బిజెపి జాతీయ మండలి జరిగే నాటికి బిజెపిలో 3 కోట్ల మంది చేరారు. 2014లో అమిత్ షా పార్టీ అధ్యక్షుడయ్యే నాటికి బిజెపిలో 3.5 కోట్ల మంది సభ్యులుండేవారు. నరేంద్రమోదీ దేశ రాజకీయాల ప్రధాన స్రవంతిలో అడుగుపెట్టిన తర్వాత ప్రజల్లో ఎక్కడలేని భావావేశం పెల్లుబుకి, కేవలం ఏడాదిలో సభ్యత్వం మూడింతలు పెరిగి 11 కోట్లకు చేరుకుంది. మరో నాలుగేళ్లలో 2019 నాటికి మరో ఏడు కోట్ల మంది బిజెపిలో చేరడంతో బిజెపి సభ్యత్వం 18.2 కోట్లమందికి చేరుకుంది. మోదీ హయాంలో బిజెపి చైనా కమ్యూనిస్టు పార్టీకి రెట్టింపు జనబలాన్ని సంపాదించింది.సభ్యత్వం విషయంలోనే కాదు దేశ రాజకీయాల్లో బిజెపి ఒక నిర్ణాయక శక్తిగా మారడం కూడా ఒక క్రమ పరిణామంగా జరిగింది. 1980లో బిజెపి ఏర్పడినప్పటికీ ఇందిరాగాంధీ మరణం వల్ల ఏర్పడిన సానుభూతి పవనాల మూలంగా 1984 ఎన్నికల్లో మొత్తం 542 లోక్‌సభ సీట్లలో బిజెపి కేవలం రెండు సీట్లే గెలుచుకుంది. మొట్టమొదటిసారి స్వతంత్రంగా పోటీ చేసిన బిజెపి ఇందిర హత్యానంతర పరిస్థితుల్లో కూడా 7.66 శాతం ఓట్లు సాధించింది, దాదాపు 101 సీట్లలో రెండవ స్థానం సంపాదించింది. సానుభూతి పవనాలు లేకపోతే 1984లోనే బిజెపి ఓట్ల శాతం 10 నుంచి 15 శాతం వరకు చేరుకునేది. సరిగ్గా నాలుగేళ్లలో 1989లో బిజెపి ఓటు శాతం 11.36కు పెరిగి, ఇద్దరు సభ్యుల నుంచి 86 సీట్ల వరకు సాధించింది. మరో రెండేళ్లలో ఈ ఓటు శాతం దాదాపు రెట్టింపై 20.11 శాతానికి చేరుకుని 120 సీట్లకు పెంచుకుంది. అప్పటి నుంచీ 2014 వరకు బిజెపి ప్రతి ఎన్నికల్లోనూ 19 నుంచి 22 శాతం మధ్య జాతీయ స్థాయిలో సాధిస్తూనే వచ్చింది. 2014లో మోదీ రంగప్రవేశం తర్వాత మొట్టమొదటిసారి 31.34 శాతం సీట్లు సాధించి లోక్‌సభలో 282 సీట్లు గెలుచుకుని పూర్తి మెజారిటీ సాధించింది.మోదీ హయాంలో బిజెపికి ఈ అద్వితీయ విజయాలు లభించేందుకు కారణాలేమిటో ఇండియా టుడే 'మూడ్ ఆఫ్ ద నేషన్' నివేదికను అధ్యయనం చేసిన వారికి స్పష్టం అవుతుంది. భూపేంద్ర యాదవ్ తన పుస్తకంలో ఈ విజయ గాథను మరింత శాస్త్రీయంగా వివరించారు. ఇవాళ బిజెపి సంస్థాగత యంత్రాంగం ఎంత పటిష్టంగా ఉన్నదంటే, ప్రభుత్వం ఏ పథకాలను అమలు చేసినా పార్టీ దాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లగలుగుతోంది. టెక్నాలజీని అద్భుతంగా ఉపయోగించుకుని ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనాలను నేరుగా బదిలీ చేయగలుగుతోంది. ఇతర పార్టీలతో పోలిస్తే బిజెపి కుటుంబ పార్టీ కాదు, ప్రతి మూడేళ్లకూ బిజెపిలో దేశంలో అన్ని స్థాయిల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుగుతాయి. జాతీయ స్థాయి నుంచి రాష్ట్రాల స్థాయి వరకు అధ్యక్షులు, ఆఫీసు బేరర్లు మారుతారు. మారుతున్న తరం ఆకాంక్షలకు అనుగుణంగా బిజెపిలో కొత్త తరానికి కీలక బాధ్యతలు అప్పగిస్తారు. ఒక కుటుంబంలో ఒకరికే అవకాశం ఇవ్వాలని నిర్దేశించి వారసత్వానికి కళ్లెం వేసింది. గ్రామ స్థాయి నుంచీ, బూత్ స్థాయి వరకూ సుశిక్షితులైన కార్యకర్తలనుంచి నిరంతరం సమాచారం సేకరించి ప్రభుత్వ, పార్టీ విధానాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకునే ఏకైక పార్టీ బిజెపి. ఇంత ప్రజాస్వామ్యబద్ధంగా, నిరంతరం ఎదుగుతూ ఉన్న బిజెపిని సమీప భవిష్యత్‌లో దెబ్బతీయగలమని ఎవరైనా భావిస్తే అది పగటికలలు కనడమే కాక మరేమవుతుంది?

# రాజ్యాంగ నిష్ఠ కోల్పోయిన మన రిపబ్లిక్

పెరుగుతున్న నిరుద్యోగంబీ అభివృద్ధి వెనుక నిర్వాసితులుబీ కట్టుదప్పిన నూతన ఆర్థిక విధానంబీ ప్రైవేట్ రంగంలో ప్రభవిస్తున్న ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోగల విధంగా శిక్షణ ఇవ్వని విద్యా విధానంబీ కొవిడ్ మహమ్మారిని అదుపుచేయడంలో అసమర్థతబీ ఎన్నికలలో లబ్ధికి ఓటర్లను కులమతాల వారీగా చీల్చే కుతంత్రాలుబీ సామాజిక న్యాయసాధనకు ఉద్దేశించిన రిజర్వేషన్ల సక్రమ అమలుపై ఉపేక్షబీ ఎన్నికల సంఘం మొదలైన స్వతంత్ర రాజ్యాంగ సంస్థలను బలహీనపరచడం... 73వ గణతంత్ర దినోత్సవ వేళ ప్రతి భారతీయ పౌరుడిని కలవరపెడుతున్న తిరోగామి పరిణామాలు ఇంకా ఎన్నో!భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ ముసాయిదా రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభకు సమర్పిస్తూ చెప్పిన కొన్ని సత్యాలను ఈ సందర్భంగా మనం తప్పక గుర్తు చేసుకోవాలి: 'రాజ్యాంగం ఎంత మంచిదైనా, దానిని అమలుపరిచేవాళ్ళు చెడ్డవాళ్ళయితే అది కూడా చెడ్డదైపోవవడం ఖాయంబీ రాజ్యాంగం ఎంత చెడ్డదయినా దానిని అమలుపరిచేవాళ్ళు మంచివాళ్ళయితే అది మంచిదవడం కూడా అంతే ఖాయం'. ఆయన ఇంకా ఇలా అన్నారు: 'రాజ్యాంగం పనితీరు కేవలం రాజ్యాంగ స్వరూపంపై మాత్రం ఆధారపడి ఉండదు. రాజ్యాంగం దేశానికి శాసన నిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖ, న్యాయశాఖలను మాత్రమే అందించగలదు. ఈ మూడు శాఖలు, ప్రజలపైన, వారు ఏర్పాటు చేసుకున్న రాజకీయ పార్టీలపైన ఆధారపడి పనిచేస్తాయి. రాజకీయ పార్టీలు ప్రజల కోరికలకు, వారి రాజకీయాలకు పనిముట్లుగా ఉంటాయి. భారత ప్రజలూ, వారి పార్టీలు అన్నీ సమూహాలు ఎలా నడచుకుంటాయో ఎవరు చెప్పగలరు?' ప్రజాస్వామిక పాలనకు, జీవన విధానానికి విశ్వసనీయమైన మార్గదర్శి భారత రాజ్యాంగం. అయితే ప్రస్తుత దేశ పాలకులు రాజ్యాంగ మౌలికసూత్రాలను ఉల్లంఘిస్తున్నారు. రాజ్యాంగ పీఠిక రాజ్యాంగంలో భాగమని కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 'భారత పౌరులు అందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయాన్ని' సమకూర్చాలని మన రాజ్యాంగ పీఠిక నిర్దేశించింది. మరి ఈ నిర్దేశాన్ని 'సత్య నిష్ఠా పూర్వకంగా' అనుసరిస్తున్నామా? మూడు దశాబ్దాల క్రితం మన పాలకులు ఔదలదాల్చిన నూతన ఆర్థిక విధానం సమస్త ఉత్పత్తి కార్యకలాపాల ప్రైవేటీకరణకు ప్రాధాన్యమిచ్చింది. జాతికి సిరిసంపదలు సృష్టించిన ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఇలా ప్రారంభమై అలా ఊపందుకుంది. ఖాయిలా పడిన పరిశ్రమలను ప్రైవేటీకరించడం సమర్థనీయమే. లాభాలతో నడుస్తూ ఆర్థికాభివృద్ధి చోదకశక్తులుగా ఉన్న ప్రభుత్వరంగ పారిశ్రామిక సంస్థలను సైతం ప్రైవేట్ వ్యక్తులపరం చేయడమెందుకు? ప్రైవేటీకరణను విచక్షణారహితంగా అమలుచేయడంతో సామాజికంగా వెనుకబడిన వర్గాలవారు ఉద్యోగావకాశాలను కోల్పోయారు. ప్రభుత్వోద్యోగాలలో వాటా కల్పించడం ద్వారా రిజర్వేషన్ల విధానం వారి అభ్యున్నతికి భరోసా కల్పించింది. అయితే అడ్డు ఆపు లేని ప్రైవేటీకరణ అసలు రిజర్వేషన్ భావననే రూపుమాపింది. ఆర్థిక న్యాయభావనను సైతం అది అస్పష్ట పరిచింది. సరళీకరణ విధానాలు సంపన్నులకే ఎనలేని ఆస్తులు కట్టబెట్టాయి. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్నే తీసుకోండి. ఉక్కు కర్మాగారానికి ఆవశ్యకమైన క్యాప్టివ్ మైన్స్‌ను ఆ స్టీల్ ప్లాంట్‌కు కేటాయించనేలేదు. కేటాయించకపోగా నష్టాలతో నడుస్తున్నదనే సాకుతో దాని ప్రైవేటీకరణకు పూనుకున్నారు. విశాఖ ఉక్కు ఏమవుతుందో గానీ ఆంధ్రా బ్యాంకు యూనియన్ బ్యాంకు అయిపోయింది! ప్రజల మనోభావాలను లెక్కచేయకపోవడం, ప్రజా జీవన స్రవంతిలో స్థానికత ప్రాధాన్యాన్ని గౌరవించకపోవడం నియంతృత్వ పాలకుల రీతి రివాజు కాబోలు. స్వాతంత్ర్య జాగృతి కాలంలో తెలుగు పెద్దల్లో అగ్రగణ్యుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య మచిలీపట్నంలో నెలకొల్పిన సంస్థ ఆంధ్రా బ్యాంక్. ఆంధ్రుల ఆర్థిక కార్యకలాపాలు చిరకాలంగా దానితో ముడివడి ఉన్నాయి. ఈ చరిత్ర గురించి ఎంతగా ఘోషించినా దేశ పాలకులు పట్టించుకోలేదు.ఆలోచనా స్వాతంత్ర్యాన్ని, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను కేంద్రంలోని ప్రభుత్వమూ, దాన్ని నడుపుతున్న రాజకీయ పక్షమూ అణచివేస్తున్నాయి. అదే పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలోనూ ఇదే పరిస్థితి. అసమ్మతి స్వరాలను నొక్కివేస్తున్నారు. భిన్నాభిప్రాయాలను అనుమతించడం లేదు. విమర్శించేందుకు సాహసించిన వారిని నిర్దాక్షిణ్యంగా అణచివేస్తున్నారు. అధికారపక్ష పరివారం కొంత మంది ఉదారవాదులు, స్వేచ్ఛా చింతకులను నిర్మూలించింది. మరికొంత మంది జైళ్ళలో మగ్గుతున్నారు.దేశ పౌరులు అందరూ తమ తమ మత విశ్వాసాలను స్వేచ్ఛగా అనుసరించగలుగుతున్నారా? ఆరాధనా స్వాతంత్ర్యాన్ని కలిగి ఉన్నారా? అసహనం పెరిగిపోతోంది. అల్పసంఖ్యాక వర్గాలు, ముఖ్యంగా ఆర్థికంగా బలహీనులు అయిన వారిని అధికారంలో ఉన్న మితవాద పక్షం కార్యకర్తలు నానా వేధింపులకు గురిచేస్తున్నారు. దేశవ్యాప్తంగా చాలా ప్రాంతాలలో పరువు హత్యలు జరుగుతున్నాయి. సమానావకాశాలు, సమాన హోదా అత్యధికులకు గగన కుసుమాలు. అధికారంలో ఉన్న వారి దృష్టి ఎంతకూ ఓటు బ్యాంకులను కాపాడుకోవడంపైనే ఉంటోంది. బలహీన వర్గాల ప్రజలకు ప్రధాన స్రవంతి అభివృద్ధి కార్యకలాపాలలో భాగస్వామ్యం కల్పించకుండా వారికి సంక్షేమ కార్యక్రమాలు అమలుపరుస్తున్నారు! అధికారంలో ఉన్న పార్టీల దయాదాక్షిణ్యాలపై సదా ఆధారపడి ఉండేలా చేయడమే సకల పాలకుల లక్ష్యంగా ఉంది. సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తున్నారా? వ్యక్తుల హుందాను గౌరవిస్తున్నారా? ఈ ప్రశ్నలకు సమాధానాల కోసం దళితుల జీవితాలను చూడండి. దాడులు, దౌర్జన్యాలు వారి నిత్యానుభవాలు కావూ? దళితుల ఊచకోతలు యథేచ్ఛగా చోటుచేసుకుంటున్నాయి. సరైన విద్యావకాశాలు వారికి సుదూరం. గ్రామాలలో శ్రీమంతుల అభిజాత్యాలను ఇప్పటికీ వారు సహించివలసిందే. దళితుల జీవన భద్రతకు, జీవిత హుందాకు రాజ్యాంగబద్ధమైన రక్షణలకు కొదవలేదు. ఆచరణ విషయమేమిటి? ఎస్సీ ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం-1989 నే తీసుకోండి ఈ చట్టం కింద నమోదైన కేసుల దర్యాప్తు, విచారణ వాటి తార్కిక అంతానికి చేరవు గాక చేరవు. సంపద సృష్టికర్తలు, కాదూ, శ్రమజీవులకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు దేశ సమగ్రత, సమైక్యతలను ఎలా కాపాడతాయి?మరి ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి సూచీలో మన భారత్ (189 దేశాలలో) 131వ స్థానంలో ఉండడంలో ఆశ్చర్యమేముంది? అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్య భావననే మన పాలకులు నిస్సిగ్గుగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రజల జీవితాలను ఎంతగానో ప్రభావితం చేసే అంశాలపై చట్ట సభలలో స్వేచ్ఛాయుత చర్చకు అసలు ఆస్కారమివ్వడం లేదు. చర్చించి ఆమోదిస్తున్న బిల్లుల కంటే చర్చించకుండా ఆమోదిస్తున్న బిల్లులే అధికంగా ఉన్నాయనడంలో అతిశయోక్తి లేదేమో! నిరసన తెలిపే సభ్యులను సభ నుంచి సస్పెండ్ చేస్తున్నారు. ఇదేమి పార్లమెంటరీ ప్రజాస్వామ్యం? న్యాయవ్యవస్థను కార్యనిర్వాహక వ్యవస్థ నియంత్రిస్తోంది. తమకు అనుకూలంగా వ్యవహరించేలా న్యాయమూర్తులను పాలకులు ఒత్తిడి చేస్తున్నారు. నాలుగేళ్ల క్రితం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు నలుగురు అసాధారణంగా మీడియా ముందుకురావడం ఈ రాజ్యాంగ విరుద్ధ ధోరణులకు వ్యతిరేకంగానే కాదూ? న్యాయవ్యవస్థలో నిష్పాక్షికత కొరవడడం ప్రజాస్వామ్యానికి మేలు చేస్తుందా? రూ.1000, రూ.500 కరెన్సీ నోట్ల రద్దు ఒక విధ్వంసక చర్యగా మిగిలింది. నల్లధనాన్ని వెలికి తీసేందుకే పెద్ద నోట్లను రద్దు చేస్తున్నట్టు ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటించింది. మరి ఆ లక్ష్యం ఏ మేరకు నెరవేరింది? ఆ చర్య మూలంగా కాయకష్టంపై బతికేవారు, అనియత రంగ కార్మికులు, బండ్లపై కూరగాయలు మొదలైన వాటిని ఇంటింటికి తీసుకువెళ్ళి అమ్ముకునేవారు, ఇతర వీధి వ్యాపారులు ఎంతగానో నష్టపోయారు. వారిలో అత్యధికులు ఇప్పటికీ కోలుకోలేక పోవడం ఒక కఠోర వాస్తవం. అనియత రంగం ఉనికిని, దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలకు అది చేస్తున్న విశేష దోహదాన్ని ప్రభుత్వం అసలు పరిగణనలోకి తీసుకోవడం లేదు. ఇదేమి ప్రజాపాలన? కొవిడ్ విలయంలో ఎక్కువగా విలవిలలాడిపోయింది కూడా అనియతరంగ కార్మికులే కాదూ? లాక్‌డౌన్ పర్యవసానాలను అంచనావేయడంలో విఫలమైన ప్రభుత్వం అశేష ప్రజలను అనేకానేక ప్రయాసల పాలు చేసింది. వలస కార్మికుల కష్టాలు ఆలపించిన ఆర్త గీతాలు పాలకులకు వినపడలేదా? అంతా బాగుందనే దృక్పథంతో వ్యవహరించలేదూ? వాక్సిన్ల విషయంలోనూ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించిందా? కొవిడ్ రెండో విజృంభణను ముందుగా పసిగట్టలేకపోయింది. కేంద్రం ఒక దశలో వాక్సిన్ల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకే వదిలివేసింది. చివరకు సుప్రీంకోర్టు జోక్యంతో ఆ బాధ్యతను మళ్ళీ చేపట్టింది. వరుసగా తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వల్లే జాతి 'బతుకు నరం' తెగిపోతున్నప్పుడు దేశ పాలకులు నిస్సహాయంగా ఉండిపోయారు. సమాజంలో సంకుచితత్వ విభజనలను సృష్టించేందుకు కేంద్రంలోని పాలకులు పలు విధానాలను రూపొందించి అమలుపరుస్తున్నారు. లౌకికవాదం గురించి కొత్త కథనాలను ప్రచారంలో పెడుతున్నారు. అధిక సంఖ్యాకుల మతానికి అగ్రప్రాధాన్యమిస్తున్నారు. అల్పసంఖ్యాకుల మత స్వేచ్ఛకు అవరోధాలు కల్పిస్తున్నారు. జాతి ధార్మిక జీవనం మున్నెన్నడూ లేని విధంగా సంకుచిత ధోరణులతో ప్రభావితమవుతోంది. దేశ అధికారపక్షం వ్యక్తిపూజను ప్రోత్సహిస్తోంది. వ్యక్తి కేంద్రిత రాజకీయాలకు ప్రాధాన్యమిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహసిస్తోంది. చరిత్రను తిరగరాస్తున్నారు. తిరగరాసిన చరిత్రనే బోధిస్తున్నారు అధిక సంఖ్యాకుల సంస్కృతికే ప్రాధాన్యమిస్తున్నారు. మన పురా నవ నాగరికతకు శోభనిచ్చిన వివిధ మతాలు, సామాజిక సముదాయాలను నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ ధోరణి దేశానికి యశస్సు నిస్తుందా? సామాన్యునికి సాధికారత కల్పిస్తుందా? అభివృద్ధి ప్రాజెక్టుల నెపంతో ప్రజలను నిర్వాసితులను చేస్తున్నారు. నిర్వాసితులకు న్యాయబద్ధంగా నష్ట పరిహారాలు చెల్లించడంలేదు. వారికి పునరావాసం కల్పించడం లేదు. నిర్వాసితుల పట్ల ఈ నిర్లక్ష్యాన్ని దేశ సర్వోన్నత న్యాయస్థానం పలుమార్లు గర్హించింది. వారికి న్యాయం జరిగేలా చూసేందుకు ప్రభుత్వాలకు అనేక నిర్దేశాలు జారీ చేసింది. పాలకులు వాటిని పాటిస్తేనా? న్యాయబద్ధమైన నష్టపరిహారం చెల్లింపు అనేది సకల నిర్వాసితులకు ఒక పగటి కలగానే మిగిలిపోయింది. న్యాయప్రక్రియ వ్యయభరితమైనది కావడంతో పేదలు న్యాయస్థానాలకు వెళ్ళలేక పోతున్నారు. సత్యం ఎలా జయిస్తుంది? న్యాయం ఎలా వర్ధిల్లుతుంది? ప్రస్తుత పాలకులు అనుసరిస్తున్న ఈ విధానాలు ఇలాగే కొనసాగితే దేశ పురోగతి స్తంభించిపోతుంది. 'శ్రేష్ఠ భారత్' సుదూర స్వప్నమే అవుతుంది. కమ్మిన చీకట్లను దేశ పౌరులు అందరూ నిశితంగా చూడాలి. వ్యథను చించే ఆలోచన చేయాలి. అంధకారం ఆవలి వెలుగులను చూడాలి. ఆ దిశగా ముందడుగు వేయాలి. ఎన్నికలలో వివేకవంతమైన తీర్పు ఇవ్వాలి. ఎన్నికలే మన ప్రజాస్వామ్యానికి ఆశాజ్యోతి. అది ఆరిపోకూడదు. దేదీప్యమానంగా ఉండాలంటే మన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించాలి. ధర్మాధర్మ విచక్షణతో వేసే ఓటే మనకు వెలుగు బాటను నిర్మిస్తుంది.




# ఇదేనా మన భారతం... ఇదేనా మన గణతంత్రం....

**మారాల్సింది ఎవరు,ఒక్కసారి ఆలోచించండి...**

**ప్రశ్నించే తత్వం లేకపోతే అది బానిసత్వం కిందే లెక్క...**

**మనం మారుదాం... సమాజాన్ని, దేశ స్థితిగతులను మారుద్దాం...**

**కుల మతాల చిచ్చులు తగ్గలేదు..పేద,ధనిక తారతమ్యం తీరలేదు...**

కానీ ప్రతీ యేడు జనవరి26,ఆగస్టు 15 ను పండగలా జరుపుకుంటున్నాము.జనవరి ఫస్ట్ న అందరూ ఒక కొత్త ఆలోచనతో ఈ యేడు అభివృద్ధికి మొదటి అడుగు వేద్దాం అనుకుంటారు.కానీ జనవరి26,ఆగస్టు 15నో మన దేశాన్ని ఏ విధంగా ముందడుగు వేయిద్దాం అని ఆలోచించే వారు ఎంతమంది?సమాజ ప్రక్షాళన, రాజకీయాలు కుళ్ళిపోయాయి,నాయకులు గతి తప్పారు అని రోజూ అనుకుంటున్న మనం నిజాయితీగా ప్రయత్నిస్తే ఈ నాయకులు, రాజకీయాలు, సమాజం అటుపిమ్మట దేశంను మార్చడం పెద్ద సమస్యా?ప్రతిపక్షం,అధికార పక్షం అన్న తేడా లేకుండా నాయకుడు అనేవాడు తప్పు చేస్తే ప్రశ్నించే ధైర్యం, సత్తా లేకపోతే అది బానిస వ్యవస్థ కిందే లెక్క,మరి ఆ ప్రశ్నించే సత్తా మనకెంత మందిలో ఉంది,అది లేనప్పుడు ఎన్ని స్వాతంత్ర్య దినోత్సవాలు,గణతంత్రాలు జరుపుకుని ఏం లాభం.స్వాతంత్ర్యం కొరకు నిస్వార్థంగా పోరాడిన యోధులను ఎంతమందిని స్మరిస్తున్నాం.దేశంలో అన్ని వర్గాలు బాగుండాలని కలలు కన్న అంబేద్కరుణ్ణి ఒక్క దళిత వర్గానికే పరిమితం చేసాం,దేశ స్వాతంత్ర్యం కొరకు ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడి అసువులు బాసిన భగత్ ను,సుభాష్ ను,ఆజాద్ ను ఒక్క మతానికే పరిమితం చేసాం. ఆంగ్లేయులు వదిలి వెళ్ళిన విభజించు పాలించు సూత్రాన్ని అలవర్చుకున్న కొంతమంది నేడు పౌరులను కులాల పేరిట,మతాల పేరిట అణచివేతకు గురి చేస్తూ అధికారాన్ని అనుభవిస్తున్నారు.స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా కుల,మత తారతమ్యాలు సమసిపోయ యా?. అడ్మిషన్ ఫారం లలో,అప్లికేషన్ ఫారం లలో కులం అనే కాలమ్ లేని రోజెప్పుడు వస్తుందో కులాల పేరుతో ఓట్లు అడగడానికి వస్తున్న వారిని నిలదీసి నాకు కులం కాదు అభివృద్దే ముఖ్యం అని ప్రతీ పౌరుడు ప్రశ్నించే రోజు ఎప్పుడు వస్తుందో అప్పుడే సాధించినట్టు మనం నిజమైన స్వాతంత్ర్యం అదే మనకు ఘనమైన గణతంత్రం.

సత్యకిషోర్. కాంచనపల్లి. సీనియర్ జర్నలిస్ట్.

## ఈనెల 27న జిల్లా ఇంఛార్జి మంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మల్లాది విష్ణు

### పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు ఆదేశం



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : సెంట్రల్ నియోజకవర్గంలో ఈనెల 27న జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. నూతనంగా నిర్మించబడిన కమ్యూనిటీ హాల్స్, సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాలకు సంబంధించి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రాజీవ్ నగర్, ముత్యాలంపాడు, మధురానగర్ మరియు ఇందిరాగాంధీ స్టేడియంలలో జరుగుతున్న పనులను స్థానిక కార్పొరేటర్లు, డివిజన్ ఇంఛార్జిలు, అధికారులతో కలసి సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు పరిశీలించారు. సమయం తక్కువగా ఉన్నందున పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లలో ఎక్కడా ఎటువంటి పొరపాట్లు దొర్లకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే వివిధ అంశాలలో ఆయా శాఖల అధికారులకు అప్పగించిన విధులను బాధ్యతాయుతంగా పూర్తిచేసి పర్యటనను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు కొంగితల లక్ష్మీపతి, నాయకులు పెనుమత్స సత్యం, కుక్కల రమేష్, మోదుగుల గణేష్, ఒగ్గు విక్కీ తదితరులు ఉన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా క్విజ్ పోటీలు



పొన్నూరు జనవరి25 (ప్రజాపాలన ప్రతినిధి) : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మంగళవారం పొన్నూరు మున్సిపల్ కార్యాలయంలో లో వివిధ పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పులిచింతల ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ అదేయ్య తో పాటు కమిషనర్ రాధ, తాసిల్దార్ డి. పద్మనాభుడు పాల్గొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటరు విలువ అంశంపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆదేయ్య మాట్లాడుతూ ఓటు విలువ ప్రాధాన్యతను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటివద్దే వ్యర్థాలను వేరు చేయండి.. చెత్త సమస్యను పరిష్కరించకుందాం



సత్తెనపల్లి : ప్రజాపాలన : ఇంటి వద్దే తడి, పొడి చెత్తను వేరు చేసి సంపద తయారీకి.., నియోజకవర్గం లో స్వచ్ఛత సాకారానికి సమిష్టిగా కృషి చేద్దామని శాసనసభ్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. 18 వ వార్డు కౌన్సిలర్ తోట సుధారాణి ఆధ్వర్యంలో సోమవారం డస్ట్ బిన్ ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా అంబటి మాట్లాడుతూ..తడి, చెత్త ఎలా వేరు చెయ్యాలి,వాటి వల్ల ఉపయోగాలు గురించి వివరించారు. గృహాల వద్దే వేరుచేసి చేస్తే వాటినుండి గ్యాస్ ,విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారన్నారు. పొడి చెత్త నుంచి కూడా ఆదాయం సమకూరుతుందని ప్రజలు సహకరించాలని సూచించారు. కమిషనర్ కొలిమి షమ్మీ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ నిధులతో కాకుండా దాతల సహకారంతో డస్ట్ బిన్ ల పంపిణీ ని శాసనసభ్యులు వారు అందిస్తున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందాము అన్నారు. దాతలకు స్ఫూర్తిని ఇచ్చేలా, జిల్లాలో ఆదర్శంగా నిలిచేలా తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బంది అందించాలని కోరారు. అనంతరం స్థానిక మహిళలకు రెండు రకాల బెస్ట్ బిన్ లను పంపిణీ చేశారు. వైస్ ఛైర్మన్ కోటేశ్వరరావు నాయక్, కౌన్సిలర్లు అచ్యుత శివప్రసాద్, వార్డు నాయకులు తోట వెంకటేశ్వరరావు, లోకా మాధవ్, పెద్దింటి వెంకటేశ్వర్లు, వెంకటరావు,తుమ్మల వెంకటేశ్వరరావు, మండదపు శివసాయి,18 వ వార్డు సచివాలయం సిబ్బంది, వాలంటియర్లు, అన్ని వార్డుల ఇంచార్జీలు అందరూ పాల్గొన్నారు.

## ప్రజా పాలన స్నేహ టీవీ క్యాలెండర్ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జనవరి 25 ప్రజాపాలన ప్రతినిధి: స్నేహ టీవీ ,ప్రజాపాలన 2022 సంవత్సరం నూతన క్యాలెం డర్ ను జగ్గయ్య పేట శాసనసభ్యులు సామినేని ఉ దయభాను ఆవిష్కరించారు ఈ కా ర్యక్రమంలో భా గంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన అనే పత్రిక ప్రజలకు బాగా చేరువైందని నిజాన్ని నిర్భయంగా రా స్తుందనికితాబిచ్చారు దినదినాభివృద్ధి చెందుతూ అ భివృద్ధి పథంలోకి రావాలని ఈ సందర్భంగా వారు ఆ యన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రజాపాలన అధినేత రత్నరాజు స్నేహ టీవీ రిపోర్టర్ రామకృష్ణ ప్ర జా పాలన రిపోర్టర్ మాధవరావు,హరీష్ తదితరులు పా ల్గొన్నారు.

# నరసరావుపేట పట్టణాన్నే జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

### నరసరావుపేట జిల్లా సాధన సమితి కన్వీనర్ గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్



నరసరావుపేట. ప్రజాపాలన : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో నూతన జిల్లాలను ప్రకటిస్తున్న నేపథ్యంలో నరసరావుపేట పట్టణాన్నే జిల్లా కేంద్రంగా ప్రకటించాలని నరసరావుపేట జిల్లా సాధన సమితి కన్వీనర్ గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ అన్నారు. మంగళవా రం నరసరావుపేటలోని ప్రకాష్ నగర్ లో నరసరావుపేట జిల్లా సాధన సమితి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ సకల సదుపాయములు కలిగిన నరసరావుపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించడం వలన ప్రస్తుతం తక్కువ ఖర్చుతో జిల్లాగా అభివృద్ధి చేయవచ్చని 105సంవత్సరముల మున్సిపాలిటీ చరిత్ర కలిగిన నరసరావుపేటలో విద్య,వైద్య సదుపాయములకు అనువైన ప్రదేశమని ఇప్పటికే జిల్లా వైద్యశాల,జెఎన్ టియూ యూనివర్సిటీ,వర్యాటక ప్రదేశమైన కోటప్పకొండ ఉన్నాయని,నరసరావుపేట నుండి ఎక్కడికైనా రవాణా మార్గం సులువుగా ఉంటుందని నరసరావుపేట పట్టణాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించడం నరసరావుపేట పార్లమెంట్ పరిధిలోగల నియోజకవర్గాలన్నీ అభివృద్ధి చెందుతాయని అన్నారు. అనంతరం నరసరావుపేట పట్టణ జిల్లా సాధన సమితి కోకన్వీనర్ డా.గోదా రమేష్ కుమార్ మాట్లాడుతూ సుమారు రెండు సంవత్సరముల నుండి నరసరావుపేట పట్టణాన్నే జిల్లా కేంద్రంగా ప్రకటించాలని నరసరావుపేట పట్టణ జిల్లా సాధన సమితి కన్వీనర్ గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ గారి ఆధ్వర్యంలో నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో గల ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు ని ఎమ్మెల్యేలు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి,విడదల రజని,బొల్లా బ్రహ్మనాయుడు,అంబటి రాంబాబు,కాసు మహేష్ రెడ్డి పాటు గుంటూరు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ని కూడా కలసి వినతి పత్రాలను అందజేశామని, ఇప్పటికే గురజాల నియోజకవర్గం లో మెడికల్ కాలేజ్ మరియు రోడ్లను,సిమెంట్ ఫ్యాక్టరీలను కూడా నిర్మించి అభివృద్ధిచేసినం దుకు హర్షం వ్యక్తం చేస్తున్నామని నూతన జిల్లా కేంద్రంగా నరసరావు పేట పట్టణాన్నే ప్రకటించాలని ఇప్పటికే నరసరావుపేట పార్లమెం ట్ పరిధిలోని వివిధ మండలాలలో రెండు లక్షల సంతకాల సేకరణ మరియు నరసరావుపేటలో కుల,మత,రాజకీయాలకు అతీతంగా రౌండ్ టేబుల్ సమావేశాలను ఏర్పాటుచేసి అందరి మద్దతును కూడగట్టామని,గత సంవత్సరం సంక్రాంతికి నరసరావుపేటలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పర్యటనలో 900మందితో పట్టణంలో ప్లకార్డుల ప్రదర్శన నిర్వహించామని ముఖ్యమంత్రి వైయస్ జగన్ నరసరావుపేట పట్టణాన్నే జిల్లా కేంద్రంగా ప్రకటిస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకురాలు విడతల రమాదేవి,రేపూడి కుమారి,రమేష్,దిబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు జిల్లా ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి స్థలం గుర్తింపు





గుంటూరు.ప్రజాపాలన :గుంటూరు జిల్లాకు గతంలో మంజూరై.. నిర్మాణానికి నోచుకోని ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణంలో వేగంగా పురోగమనం మొదలైంది. సరైన స్థలం దొరకక నిర్మాణంలో జరుగుతున్న జాప్యానికి ముంగింపు పడనుంది. ప్రతిపాడు మండలంలోని, నడింపాలెం గ్రామం వద్ద 100పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించామని, నిర్మాణానికి అవసరమైన తగు చర్యలు తీసుకోవాలని కేంద్రం కార్మిక శాఖకు అనుభందమైన ఈఎస్ఐ కార్పొరేషన్ వారు జిల్లా కలెక్టర్ వారికి లేఖ పంపారు. ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం చేపట్టేందుకు నడింపాలెం వద్ద స్థల ఎంపిక కమిటీ గుర్తించి పంపిన 8.60ఎకరాల భూమికి సంబందించిన ప్రతిపాదనలను ఆమోదించారని జిల్లా కలెక్టర్కు ఉత్వర్వులను కార్మిక శాఖ పంపింది. ఈ ప్రాజెక్టు విషయంలో మరింత ముందుకు వెళ్లేందుకు, నిర్మాణంలో ఇమిడి ఉన్న అంశాలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఈఎస్ఐ కార్పొరేషన్ సూచనలు జారీచేసింది. గుంటూరు జిల్లాలోని చిలకలూరిపేటలో స్పిన్నింగ్, జిన్నింగ్, పొగాకు పరిశ్రమలు అధికంగా ఉన్నందున కార్మికులు ఎక్కువగా ఉన్నందున గుంటూరు నుండి చిలకలూరిపేట మధ్యలో ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు అనేక మార్లు ప్రతిపాదనలు పంపగా.. వీటికి అనుగుణంగానే ఎడ్లపాడు సమీపంలోని నడింపాలెం గ్రామం వద్ద నిర్మాణ స్థలానికి ఆమోదం వచ్చింది.
గుంటూరు జిల్లాలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణాకి ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు నిరంతర కృషి గుంటూరు- చిలకలూరిపేట మధ్యలో ఆస్పత్రి నిర్మించాలని ప్రతిపాదన
లక్షలాది మంది కార్మికులతో పారిశ్రామిక ప్రాంతంగా వెలుగొం దుతున్న పల్నాడు కేంద్రంగా ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటుకి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు నిర్విరామంగా కృషి చేస్తున్నారు. చిలకలూరిపేట ప్రాంతంలో స్పిన్నింగ్, జిన్నింగ్, పొగాకు పరిశ్రమల్లో కార్మికులు అధికంగా, అలాగే గురజాల ప్రాంతంలో సిమెంట్, గ్రానైట్ పరిశ్రమల్లో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తుంటారని, అయినప్పటికీ ఈఎస్ఐ ఆస్పత్రి సదుపాయం లేక వైద్య సేవలు కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, ఈ ప్రాంతంలో 100పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలని.. కేంద్ర మంత్రులను, జిల్లా కలెక్టర్ను అనేక మార్లు కలసి ఆస్పత్రి నిర్మాణ ఆవశ్యకత విషయాన్ని అభ్యర్థించారు. చిలకలూరిపేట నుండి గుంటూరు వెళ్లే మధ్యలో ఆస్పత్రిని నిర్మించాలని విన్నవించారు. ఎంపీ చొరవతో నిర్మాణంలో పురోగతి లభించి.. ఆస్పత్రి ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, సరైన స్థలం గుర్తిస్తే ఆస్పత్రి నిర్మాణం చేపడతామని తెలియజేసింది. అప్పటి నుండి తొలుత గురజాలలో, తర్వాత చిలకలూరిపేట నియోజకవర్గం లోని, గణపవరం వద్ద 5ఎకరాలను, తిమ్మాపురం 7ఎకరాలను గుర్తించి ప్రతిపాదనలు పంపగా, కేంద్ర బృందం భూమిని పరిశీలన కూడా చేపట్టింది. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు చూపుతున్న శ్రద్ధతో.. స్థల పరిశీలన కమిటీ భూపరిశీలన చేస్తూ ఉంది. స్థల ఎంపిక కమిటీ గుర్తించిన గుంటూరు - చిలకలూరి పేట మధ్యలో.. ప్రత్తిపాడు మండల పరిధిలోని భూమిని నేడు కార్మిక శాఖ ఆమోదించింది. ఆస్పత్రి నిర్మాణం జరిగి అత్యంత త్వరలోనే కార్మికులకు ఈఎస్ఐ ఆస్పత్రి సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# ఓటు హక్కు వినియోగం అందరి బాధ్యత



నరసాపురం, జనవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రజాస్వామ్యంలో ఓటు ఒక వజ్రాయుధమని ఇంఛార్జి తహశీల్దారు కందుల బాజీ సత్యనారాయణ అన్నారు. అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక సూర్య కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఇన్చార్జి తహశీల్దార్ బాజీ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని ఓటు వినియోగించుకోవడం మనందరి బాధ్యతని ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. మనఅందరి కోసం, భావితరాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవాలని పట్టణాలు మరియు గ్రామాలలో ఓటింగ్ శాతం పెంచాలని ప్రజాస్వామ్యం బలోపేతానికి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. అందరూ ఓటు వేసి అధిక ఓటింగ్ శాతం నమోదయ్యేలా కృషి చెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు. సూర్య కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం, ప్రభుత్వం ఏకార్యక్రమం తలపెట్టినా తమ కళాశాల ముందుంటుందని అన్నారు. మంచి నాయకులను ఎన్నుకుని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగవంతంగా ముందుకు సాగి ప్రశాంతమైన సమాజాన్ని స్థాపించే భాధ్యత యువతపైన వుందన్నారు. ఇటువంటి కార్యక్రమాల వలన యువతీ యువకుల్లో మంచి ఆలోచన శక్తి, పోటీతత్వం పెరుగుతుందని తద్వారా యువత ఉన్నత శిఖరాలకు చేరుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. అనంతరం కొత్తగా ఓటు నమోదుచేసుకున్న యువతీ, యువకులకు ఫోటో గుర్తింపు కార్డులను అందజేశారు. సీనియర్ సిటిజెన్లను పూలమాలలు, పండ్లు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు ఎ. శివకృష్ణ, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ, ఎకడమిక్ సలహాదారు బి. రామచంద్రారెడ్డి, యస్.ఏ యల్. విజయరత్నం, ఆర్.ఐ. కె. విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి:తాసిల్దార్ రాజకుమారి



కంచికచర్ల,జనవరి 25(ప్రజాపాలనప్రతినిధి) 18 సం వత్సరా లు పైబడిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు న మోదు చేసుకోవాలని తహసిల్దార్ వి. రాజకుమారి పే ర్కొన్నారు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా రాజకూమారి మాట్లా డుతూ భారత రాజ్యాంగం ద్వారా డాక్టర్"బి ఆర్ అం బేద్కర్ కల్పించిన ఓటు హక్కును18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయించుకొని వినియోగించుకోవాలన్నారు అలాగేఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు తదనంతరం వృద్ధు ఓటర్లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జ డ్పిటిసి సభ్యురాలు వేల్పుల ప్రశాంతి , మార్కెట్ యా ర్డ్ చైర్ పర్సన్ మార్త రజిని, ఎంపీటీసీ సభ్యులు నన్న పనేని. నరసింహారావు, ఎంపీటీసి మాడుగుల. మధు, బీఎస్పీ బర్రె. ఉదయ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరు అర్బన్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు



పొన్నూరు జనవరి25 ప్రజాపాలన ప్రతినిధి :గత నెల 25వ తేదీన పొన్నూరు ప్రాంతంలోని జి బి సి రోడ్డు ప్రక్కన ఉన్న చైతన్య స్కూల్ వెనక ఖాళీ స్థలంలో గొర్రెలకు మేపుతున్న ఖాజీపాలెం గ్రామానికి చెందిన మచ్చ చంద్రయ్య కుమారుడు 15 సంవత్సరాల కలిగిన బాలుడు మచ్చ రాముడు అర్ధరాత్రి ఒంటి గంట సమయం నుంచి కనిపించకుండా పోయాడు. దీంతో మచ్చ చంద్రయ్య కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గ్రామాలను వెతికినా ఫలితం లేకపోయింది. ఈ నేపథ్యంలో మచ్చ చంద్రయ్య పొన్నూరు అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఆదివారం కుమారుడు రాముడు కనిపించకుండా పోయాడని ఫిర్యాదు చేశాడు. దీంతో అర్బన్ ఎస్ ఐ. హసీమ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట:(ప్రజాపాలన)గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడు తూ, ఎందరో పోరాట ఫలితం గణతంత్ర దినోత్సవం అని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం చట్టాలు అమలైన పర్వదినమని.. 73వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారతీయులందరికీ తన తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. త్యాగధనులు అందించిన ఈ గణతంత్ర రాజ్యాంలో దేశ సమగ్రతను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. జనవరి 26న మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాకలు కారణమైన యోధులను స్మరించుకుందామని ప్రజలకు ప్రత్తిపాటి పిలుపునిచ్చారు.

# ప్రముఖ ఛానెల్స్‌కు ఇంటర్వ్యూ ఇస్తున్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని)



అమరావతి, జనవరి 24: సీఎం జగన్మోహనరెడ్డి తర్వాతే తనకు కులమైనా, మతమైనా, రాజకీయాలైనా, ఇంకేదైనా అని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) స్పష్టం చేశారు. ప్రముఖ మీడియా ఛానల్స్ కు మంత్రి కొడాలి నాని ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చనిపోవడం వల్లే రాష్ట్రం రెండు ముక్కలైందని చెప్పారు. ఆయనే బతికి ఉంటే సమైక్యంగా ఉన్న రాష్ట్రం రెండుగా అయ్యేది కాదన్నారు. వైఎస్సార్ మరణంతో రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరిలా మారిందన్నారు. అదృష్టవశాత్తూ ఉన్నత భావాలు కల్గిన, 24 గంటలూ ప్రజలకు ఏదో ఒకటి చేయాలన్న తపనతో ఉండే జగన్ ముఖ్యమంత్రి అయ్యారని, ఆయనను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కులాన్ని కాపాడుకోవాల్సిన అవసరం లేదన్నారు. జగన్ లాంటి వ్యక్తిత్వం ఉన్న నాయకుడి అవసరం రాష్ట్రానికి, ప్రజలకు ఉందని చెప్పారు. దగ్గర నుండి చూశానని, జగన్మోహనరెడ్డి కోసం తనకు కులం, మతం అవసరం లేదన్నారు. జగన్ నాలుగు కాలాల పాటు ముఖ్యమంత్రిగా ఉంటే అంతే చాలని, అందుకోసమే పనిచేస్తానని, కులం కోసం పనిచేయనని చెప్పారు. సీఎం జగన్మోహనరెడ్డిని పతనం చేయాలని చంద్రబాబు, రాధాకృష్ణ, రామోజీరావు, బీఆర్ నాయుడులు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్ళంతా 420 గాళ్ళని ప్రజలకు పదేపదే చెబుతుండడం కులంపై దాడి చేసినట్టు ఎలా అవుతుందని ప్రశ్నించారు. జగన్మోహనరెడ్డిని కూలదోసి తడికె లాంటి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని ప్రయత్నిస్తున్నారని, వీళ్ళు చేసే నీచపు కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తుంటే పనికిమాలిన వాళ్ళతో డిబేట్లు పెట్టించి తనను టార్గెట్ చేస్తూ తిట్టిస్తుండడం వల్లే చంద్రబాబు 420 పనులను ఎండగడుతున్నానని చెప్పారు. గతిలేక, వేరే పార్టీలేక కమ్మ సామాజిక వర్గం చంద్రబాబు వెనకే ట్రావెల్ అవుతున్నారన్నారు. కమ్మ సామాజిక వర్గంపై చంద్రబాబు , రామోజీరావు, రాధాకృష్ణ, బీఆర్ నాయుడులకు ప్రేమ లేదన్నారు. ఢిల్లీ నుండి గల్లీ వరకు చందాలు పోగు చేసుకునే పనిలో ఉంటారన్నారు. జగన్మోహనరెడ్డి అధికారంలో ఉంటే వీళ్ళ ఆటలు సాగవని తెలుసన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే అతన్ని తడికలా అడ్డం పెట్టుకుని బ్రోకర్ పనులు చేసుకోవచ్చని అనుకుంటున్నారన్నారు. వీళ్ళ నిజ స్వరూపాన్ని తెలుసుకుని ఆ సామాజిక వర్గమే మూతి పళ్ళు రాలగొడుతుందన్నారు. చంద్రబాబుకు 40 ఏళ్ళ అనుభవం ఉన్నా ఆయన కోటలో ఉన్నా, పేటలో ఉన్నా ఒకటేనని అన్నారు. అల్జీమర్స్ తో బాధపడుతున్న చంద్రబాబు ఇంటి దగ్గర కూర్చోవాలన్నారు. లోకేష్ ను పెట్టి టీడీపీని నడపలేనన్న నిర్ణయానికి వచ్చాడన్నారు. ఎన్టీఆర్ పెట్టిన టీడీపీని ఏబీఎన్ రాధాకృష్ణ, రామోజీరావు, బీఆర్ నాయుడులకు అప్పజెప్పి వాళ్ళ డైరెక్షన్లో మేనేజర్ లా చంద్రబాబు పనిచేస్తున్నారని మంత్రి కొడాలి నాని విమర్శలు చేశారు.

## కనపర్రు గ్రామంలో పర్యటించిన డా.చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట. ప్రజాపాలన :బికనవర్రు గ్రామంలో సోమవారం రాత్రి నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్-చార్జ డా??చదలవాడ అరవింద బాబు పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు టిడిపి నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఆ గ్రామంలో జరిగిన చర్చి తిరునాళ్ళలో పాల్గొన్నారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు అందరూ ఐక్యంగా కలిసి మెలిసి ఉండాలని అన్నారు. అనవాయితీగా వస్తున్న తిరునాళ్ళ సాంప్రదాయాన్ని సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మెడబలిమి నవీన్,రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి పోనుగోటి శ్రీనివాస్ రావు, ముచ్చు వీరయ్య, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా ఓటర్ల దినోత్సవ వేడుకలు



చిలకలూరిపేట :(ప్రజాపాలన) ఓటర్ల దినోత్సవం వేడుకలు స్థానిక తహశీల్దారు వారి కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి. వసంత బాబు, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి చిలకలూరిపేట మండల తాహసిల్దార్ జి.సుజాత మరియు అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్టర్ అధికారి ఏ. వెంకట సురేష్ కుమార్ ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ తోపాటు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



ఉండి, జనవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి) : విద్యార్థులకు అంగన్వాడి కేంద్రాలు పునాదిగా నిలుస్తున్నాయని ఉండి లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కాగిత మహంకాళి, గాదిరాజు రంగరాజు అన్నారు. మంగళవారం చెరుకువాడ కాల్వపేట అంగన్వాడి విద్యార్థులకు ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి ఒడి నుంచి చదువుల బడికి తొలిఅడుగు ఇదని అన్నారు. ప్రభుత్వం1నుంచి 10వతరగతి చదివే విద్యార్థులకు బ్యాగులు ఇస్తుందని తెలిపారు. అందుచేత అంగనవాడిలో చదివే పసివాళ్ళకు దాత లయన్ పల్లెరెడ్డి అప్పిరెడ్డి ఆర్థిక సహకారంతో బ్యాగులు పంపిణీ చేశామని తెలిపారు. లయన్ రూత్ కళ మాట్లాడుతూ పసిపిల్లలుకు స్కూల్ బ్యాగులు ఇవ్వటం అభినందనీయమని అన్నారు. తమ అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసినందుకు ఉపాధ్యాయురాలు విజయ క్లబ్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధక్షుడు సత్తి బ్రహ్మరెడ్డి, మార్కెటింగ్ ఛైర్మెన్ ముదునూరి శివరామరాజు, ఆయా సుందరి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది రాయి



భీమవరం, జనవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి) : మంగళవారం 12వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా భీమవరం మున్సిపల్ కౌన్సిల్ హాలులో రెవెన్యూ శాఖ మరియు శ్రీవిజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తహసిల్దార్ ఏ.వి రమణరావు మాట్లాడుతూప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదిరాయి ఓటు హక్కని ఏదేశం, ఏరాష్ట్రంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా కుల, మతాలకు రాగద్వేషాలకు, అతీతంగా వినియోగిస్తారో ఆదేశంలో ప్రజాస్వామ్యం పదికాలాల పాటు వర్థిల్లుతుందని, నేటియువత రాజకీయ కార్యకలాపాల్లో నిమగ్నం అయ్యేలా చూడడమే ఓటరు దినోత్సవ లక్ష్యమని అన్నారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ జ్యోతి, ఎంపీడీఓ జి పద్మ మాట్లాడుతూ ఓటరు దినోత్సవం ప్రధానలక్ష్యం ఓటర్లకు సాధికారిత, జాగురూకత, భద్రత కల్పిస్తూ, సమాచారాన్ని అందించడమని,18 ఏళ్లు నిండిన యువతీ యువకులను నూతన ఓటరుగా నమోదు చేయాలని వారిని ప్రజాస్వామ్యంలో భాగస్వాములను చేయాలనే సంకల్పించిందని, నేటి ఆధునిక కాలంలో ఓటు హక్కు సులువుగా పొందేలా ఆన్ లైన్ ద్వారా ఓటు నమోదును ఎన్నికల కమీషన్ చేపట్టిందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు నమోదు నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఏ.వి.రమణ రావు, ఎండిఓ పద్మ, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ జ్యోతి, సీనియర్ సిటిజన్స్ చెరుకువాడ వెంకట్రామయ్య, శింగంశెట్టీ వెంకటేశ్వరరావు , లయన్స్ క్లబ్ సభ్యులు నరహరిశెట్టి కృష్ణ ,గంటా సుందరకుమార్ తదితరులు ఈ కార్యక్రమ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయిని సత్కరించి అభినందించారు. అనంతరం 12 మంది సీనియర్ ఓటర్లను సత్కరించి ఓటు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.ఎల్.వోలు, ఎమ్మార్వో కార్యాలయం సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, సీనియర్ సిటిజన్స్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షేమంలో ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి బొంతా

కావలి, జనవరి 25 ప్రజాపాలన ప్రతినిధి : కావలి లోనిసర్వ జనుల సంక్షేమం కోరే పోలేరమ్మ జాతర ను వైభవపేతంగా నిర్వహించడానికి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి భక్తి శ్రద్ధలతో చూపిన చొరవ అభినందనీయమని క్రిష్ణ మందిర వ్యవస్థాపకులు మాజీ కావలి సొసైటీ డైరెక్టర్ బొంతాశ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. పద నాలుగేళ్ల తర్వాత నిర్వహించిన పోలేరమ్మ జాతర విజయవంతం కావడానికి ప్రతాప్ రెడ్డి పడిన శ్రమ అద్భుతమైన దని కొనియాడారు. తాము కలలో కూడా ఊహించని విధంగా జరిగిన విస్తరణ పాత ఊరి వాసులందరినీ ఆనందానికి గురి చేసిందని, కావలి ఎమ్మెల్యే గా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి జీవితం ధన్యమైందని బొంత అన్నా రు. ఆయన ఒక సామాన్యుడిగా పొద్దు పోయేంత వరకు స్థంభాల తొలగింపులో, రోడ్డు విస్తరణలో నిలబడడం జాతరలో ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి ని ఇచ్చిందని తెలిపారు. అదే విధంగా వెంటనే వచ్చిన సంక్రాంతి పండుగ లో కళుగోళమ్మ ఉత్సవాలలో సైతం ప్రతాప్ రెడ్డి ఒక సామాన్య భక్తుడిలా నిలబడి పాల్గొనడం తో కార్యక్రమాలలో ఎటువంటి అపశృతి లేకుండా విజయవంతం గా సాగి అమ్మ వారి భక్తుల అభినందనలు పొందారని బొంతా పేర్కొన్నారు. పాత ఊరి బిడ్డ గా ప్రతాప్ రెడ్డి తన రుణం తీర్చుకున్నారని క్రిష్ణ మందిర భక్తుల తరఫున శ్రీ నివాస్ యాదవ్ ఆయనను అభినందించారు.

## బిజెపి నేతలను అరెస్టు చేయటం దారుణం



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి జనవరి25: విజయవాడ బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి గుడివాడ వెళుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఉంగుటూరు మండలం నందమూరి అడ్డ రోడ్ వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజుని అడ్డుకొని అరెస్ట్ చేసిన పోలీసులు వీర్రాజుతో పాటు మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి, నాగోతు రమేష్ నాయుడుతో పాటు 20 మంది బీజేపీ నాయకులను ఉంగుటూరు పోలీస్ స్టేషన్ కుతరలించారు సోమువీర్రాజుమాట్లాడుతూ. గుడివాడలో సంక్రాంతి సంబరాలు ముగింపు కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతున్న బీజేపీ నాయకులను అడ్డుకోవడం దారుణం సంక్రాంతి సంప్రదాయాలు జాతి సంపద సంబరాలు భారతదేశ వ్యాప్తంగా జరిగే సంక్రాంతి సంబరాలు తిలకించేందుకు వెళుతున్నాం క్యాసినో లాంటి వాటికి విరుద్ధంగా సంక్రాంతి సంబరాలు ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతోనే గుడివాడ వెళుతున్నాం ఎవరి క్లబ్ మీదకు లా అండ్ ఆర్డర్ బ్రేక్ చేయలేదు ప్రభుత్వానికి సంక్రాంతి సంబరాలు నచ్చవా క్యాసినో మాత్రమే నచ్చుతుందా బీజేపీ చేస్తున్న అనేక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అదుకుంటుంది.

## బలిజ ఎంప్లాయిస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

కావలి జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి :పట్టణం లోని గుండెమడకల దేవదానం మెమోరియల్ హాస్పిటల్ నందు బలిజ ఎంప్లాయిస్ అభ్యుదయ సేవ సమితి (బి.ఈ ఎ ఎస్.ఎస్) నూతన సంవత్సరం క్యాలెండర్-2002 ను సోమవారం డాక్టర్ ప్రభాకర్ నాయుడు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ బలిజ ఎంప్లాయిస్ అభ్యుదయ సేవ సమితి వారు కోవిడ్- 19 విపత్కర పరిస్థితుల్లో రుద్రకోట గిరిజనులకు నిత్యావసర వస్తువులు, కావలి పట్టణం 3వ వార్డు నందు నిరుపేద పూజారులుకు నిత్యావసర వస్తువులు, వలస కూలీలకు భోజన సదుపాయాలు, అదేవిధంగా ఇటీవల సాధన అనే బి.టెక్ విద్యార్థినికి ఉన్నత చదువులకై నగదు వితరణలాంటి అనేక సేవలు అందించారని కొనియాడారు. ముమ్ముందు ఈ సమితి అనేక సామాజిక కార్యక్రమాలలో ముందు ఉండాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, అధ్యక్షులు నాగిశెట్టి. శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరి బండికోటి. చలపతిరావు, పసుపులేటి. వీరప్రభాకర్, సంయుక్త కార్యదర్శి చెరుకూరి ప్రభాకర్, కమిటీ సభ్యులు డాక్టర్ చిగురుపాటి శ్రావణ్ కుమార్, తోట. శివ కుమార్, కంపొండర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లె ప్రభుత్వ హాస్పిటల్లో హెచీసీసీబీ ఆక్సిజన్ ప్లాంటు ప్రారంభం




గుంటూరు,ప్రజాపాలన ప్రతినిధి : రేపల్లెలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వద్ద హిందుస్తాన్ కోకా కోలా బేవరేజస్ (హెచీసీసీబీ) ఏర్పాటుచేసిన నూతన ఆక్సిజన్ ప్లాంటును పార్లమెంట్ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు ప్రారంభించారు. ఈ ప్లాంట్ ను అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ ఛైర్మన్, ఎంఎల్ఏ అనగాని సత్య ప్రసాద్ కు అందజేశారు. రాష్ట్రంలో కంపెనీ యొక్క కోవిడ్ కేర్ ప్రాజెక్ట్ లో ఒక భాగంగా హెచీసీసీబీ ఏర్పాటుచేసిన ఈ ప్లాంటుకు ఇంటర్నేషనల్ రెడ్ క్రాస్ సొసైటీ గుంటూరు జిల్లా శాఖ మద్దతునందించింది. ఈ కార్యక్రమంలో గుంటూరు ఐఆర్సీఎస్ ఛైర్మన్ రవి వడ్లమాని, వైస్ ఛైర్మన్ పి రామచంద్రరాజు, ట్రెజరర్ ఏ రవి శ్రీనివాస్, హెచీసీసీబీ ఆత్మకూరు ఫ్యాక్టరీ మేనేజర్ అభినవ్ సింగ్, హెచ్ఆర్ మేనేజర్ డి రఘురామ్ పాల్గొన్నారు.

## ఆజాద్ కా అమృత మహోత్సవం



రాజమండ్రి సిటీ: ప్రజాపాలన ప్రతినిధి :రాజమండ్రి స్థానిక పుష్కర ఘాట్ నుండి ఈర్యాలీ ప్రదర్శనను డి.టి.ఓ వెంకటాచలం జండా ఊపి ప్రారంభించారు. జనవరి 25 నజాతీయ పర్యటక దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆజాద్ కా అమృత మహోత్సవం కార్యక్రమం ఈ ర్యాలీ గా పుష్కర ఘాట్ నుంచి ఏ.పి.టి.డి.సి కంట్రోల్ రూమ్ వరకు పాదయాత్ర గా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిలుగా తూర్పు గోదావరి జిల్లా ఏపీ టి డి సి డివిజినల్ మేనేజర్ టీ.ఎస్ వీరనారాయణ,డి.ఈ జి.ఎస్ సత్యనారాయణ, జాయింట్ మేనేజర్ పి. వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ మేనేజర్ ఆర్.గంగ బాబు సూపర్వైజర్ పి నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీర నారాయణ మాట్లాడుతూ జిల్లా పర్యాటక శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని,కంట్రోల్ రూమ్ లో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామని అన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో పాపికొండలు టూర్ మరియు కొన్ని జిల్లాలో టూరిజం ప్లేసెస్ కూడా మొదలైందని బోటింగ్ గైడ్లైన్స్ ప్రకారం పునః ప్రారంభించామని ఆపరేటర్లు,ఏజెంట్లు సమావేశం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని యాత్రికులు ప్రయాణికులు భద్రత ధ్యయంగా కోవిడ్ సమయం కాబట్టి మాస్కులు, సానిటేజర్లు, తప్పనిసరిని మరింత భద్రతలు తీసుకునేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి.మధు,మంగేష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి జననాయక్ కర్పూరి ఠాగూర్ జయంతి

చిలకలూరిపేట:(ప్రజాపాలన)ప్రభుత్వ ఆధీనంలోని కోట్లాది ఎకరాలను పేద ప్రజలకు పంపిణీచేయటం వల్లే ఆర్థిక, సామాజిక సమానత్వం సిద్ధిస్తుందని బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ అన్నారని నాయకులు పేర్కొన్నారు. మంగళవారం నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాలు లో ఆయన జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశమంతటికీ ఆదర్శప్రాయమైన ఎన్నో విధానాలను అందించారని,అతిసామాన్యమైన, కుటుంబంలో జనవరి 24, 1924 బీహార్ లోని సమస్తిపూర్లాలోని పితౌజియాలో రాములారీ దేవీ, గోపాల్ ఠాకూర్ దంపతులకు జన్మించారని అన్నారు. బీపీ మండల్ కమిషన్ ఓబీసీ రిజర్వేషన్ సిఫారసు చేయకముందే బీహార్లో ఓబీసీలకూ స్త్రీలకు రిజర్వేషన్ 1978లోనే కల్పించిన ధీశాలని నాయకులు కొనియాడారు. స్వతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించి మహనీయుల త్యాగాలకు స్ఫూర్తిగా నిలిచిన మహా ఉద్యమనేత అని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజకీయ, పౌర హక్కులు కావాలని కోరుతూ దేశవ్యాప్త ఉద్యమం జరుగుతున్న సమయంలో లండన్లోని రౌండ్ టేబుల్ సమావేశాల్లో గాంధీ వైఖరితో కర్పూరి ఠాకూర్ నిరాశచెందారని ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేశారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 1952లో జరిగాయని భారీమెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలోకి అప్పటినించి చనిపోయేంత వరకు జరిగిన ఎన్నికల్లో దేనిలోనూ ఆయన ఓడిపోలేదని నాయకులు ముక్తకంఠంతో పేర్కొన్నారు. దేశప్రజల ఆకాంక్షలను తీర్చడానికి పాలకులు కృషిచేయాలని బలంగా వాదించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అగ్రకులాలు మాత్రమే రాజకీయాధిపత్యం వహించే బీహార్ ఓబీసీ రాజకీయాలకు ఆయనే పునాది,రాజకీయాలను, దేశరాజకీయాలను ఆయన ప్రభావితం చేసి సమర్ధవంతుడైన పాలకుడిగా, పరిపాలనా దక్షుడిగా, రాజనీతిజ్ఞుడిగా పేరొందారాని,పార్టీలకు అతీతంగా ఆయన్ని అన్ని రాష్ట్రాల్లోనూ గౌరవించటమే ఇందుకు సాక్ష్యం మని నాయకులు తెలిపారు. అధికార దుర్వినియోగానికి ఎప్పుడూ పాల్పడలేదని,అలాంటి గొప్పనాయకుడు 17 ఫిబ్రవరి, 1988 నాడు అంతిమ శ్వాసవిడిచారని అప్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశానికి ఎంతో సేవచేసినా కనీస గౌరవం దక్కని "మంగలి కులస్తులకు గొప్ప గౌరవాన్నీ, ఆత్మాభిమానాన్నీ కర్పూరి ఠాకూర్ కల్పించారని."రాజకీయ క్షేత్రంలో విశేషమైన కీర్తిని కల్గించి, సమాజాన్ని ప్రభావితం చేసిన కర్పూరీ ఠాకూర్ ను ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాగులూరు వెంకటేశ్వర్లు , అట్లూరి శ్రీనివాసరావు , రాచపుడి ఏడు కొండలు , పిల్లుట్ల హనుమాన్ , రాచపుడి వెంకటరత్నం ( మార్కెట్ యాడ్ డైరెక్టర్ ) , చేబ్రోలు వెంకటేష్ నందా , ఐనంపూడి వీరంజనేయులు , ఐనంపూడి రామకృష్ణ , సన్నాయిల శ్రీకాంత్ , సన్నాయిల జగన్నాధం , కొండ్రముట్ల నాగేశ్వరరావు , మురుగుల గోపి , మురుగుల నాని , కొండా రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకమైంది ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జనవరి 25 ప్రజాపాలన ప్రతినిధి:జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా సీనియర్ ఓటర్ అయిన మంగలి బజార్ కు చెందిన తుమ్మ శివనాగ సైదులును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను ఘనంగా సన్మానించారుఈ సందర్భంగాఎమ్మెల్యే మా ట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకమైనది అని ఆ ఓటును ఎన్నికల్లో నిర్భయంగా వినియోగిం చుకోవాలని అలాగే 18 సం దాటినా ప్రతీ ఒక్కరు ఓ టు హక్కు కొరకు దరఖాస్తు చేసుకోవాలి అని అలాగే రెవెన్యూ అధికారులు గ్రామలలో ఓటు హక్కు పై అవ గాహన సదస్సులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రంగాపురం రాఘవేంద్ర, మార్కాపుడి గాంధీ, సర్పంచ్ మద్దెలరామకృష్ణ, యార్డ్ వైస్ చెర్మెన్ గాదెల రా మారావు,మాజీ ఎంపీపీ గుడపాటి శ్రీను,నంబురి రవి, దువ్వాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరాధనను అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## శానిటోరియం ఆస్తులు అన్యాక్రాంతం చేసే కుట్ర రాజేంద్రకుమార్ వర్గీయులు దౌర్జన్యం చేస్తున్నారు..

## సెల్మా ఎండర్సన్ చర్చ్ పాస్టర్ నెల్సన్బాబు డిమాండ్



రాజమహేంద్రవరం :ప్రజా పాలన ప్రతినిధి: స్థానిక శానిటోరియం ఆవరణలో ఉన్న సెల్మా ఎండర్సన్ మెమోరియల్ చర్చ్ పాస్టర్గా పనిచేస్తున్న తన విధులను అడ్డుకుని ఆరాధనకు ఆటంకం కల్పిస్తూ పదే పదే దౌర్జన్యానికి దిగుతున్న పాస్టర్ రాజేంద్ర కుమార్ పై తక్షణం చర్యలు తీసుకోవాలని రెవరెండ్ గెడ్డం నెల్సన్ బాబు డిమాండ్ చేసారు. శానిటోరియంలో ఉన్న చర్చ్ ఆవరణలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన తనకు ఇక్కడ పాస్టర్గా విధులు నిర్వర్తించేందుకు ఎఇఎల్సి అధ్యక్షుడు చింతల ఏలియా ఆదేశాలు ఇచ్చారని ఆ ఆదేశాల కాపీలను రూరల్ తహశిల్దార్, త్రీ టౌన్ పోలీసులకు కూడా అందచేయడం జరిగిందన్నారు. తాను రిటైర్ అయ్యానంటూ తప్పుడు అబద్ధాలు ప్రచారం చేస్తూ ఈనెల 23వ తేదీన చర్చ్ లోకి ప్రవేశించకుండా రాజేంద్ర కుమార్ వర్గీయులు అడ్డుకుని దౌర్జన్యం చేసారన్నారు. ఎఇఎల్సి బై లాలో రిటైర్మెంట్ అనే పదం లేదని తనకు ప్రస్తుతం 62 సంవత్సరాలని 65 సంవత్సరాల వయసు వచ్చే వరకు ఇక్కడ పాస్టర్గా పనిచేసేందుకు గడువు ఉందన్నారు. సినడ్లో కుటుంబ పాలన సాగుతున్న నేపథ్యంలో వారి సహకారంతో రాజేంద్రకుమార్ తప్పుడు ప్రచారం చేస్తూ తన విధులను అడ్డగించడంతో పాటు తన కుమారుడు, సంఘ విశ్వాసులపై దాడులు చేయిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. తనకు ఎఇఎల్సి ఇచ్చిన ఆదేశాలు అన్ని ఉన్నాయని వీటి ద్వారా జిల్లా కలెక్టర్కు, రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో పాటు హైకోర్టును ఆశ్రయించేందుకు కూడా సిద్ధమవుతున్నట్టు తెలిపారు. ఏడు నెలల నుంచి తనకు విధులు లేకుండా పోయాయని ఎఇఎల్సి నిబంధనలకు లోబడి పనిచేస్తున్నా కొందరు చేస్తున్న కుట్రల కారణంగా ఈ పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేసారు. పాస్టర్ రాజేంద్ర కుమార్ తనకు ఉన్న రాజకీయ పలుకుబడితో ఈ విధంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఎఇఎల్సి అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకుని వెళ్లానని వారు త్వరలోనే స్పందించి తనకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని. వివరించారు. అబద్ధాలతో గెలవాలనే ప్రయత్నంతో తమ పై అధికారులను తప్పుదోవ పట్టించి తాను రిటైర్ అయ్యినట్టు ప్రచారం చేసారని ఆ తరువాత మళ్లీ తాను దరఖాస్తు చేయడంతో రికార్డులు పరిశీలించి రీ పోస్టింగ్ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం, పోలీసులు, ఇతర అధికారులు తనకు సహకరించి ఆదివారం ఆరాధనను ప్రశాంతంగా చేసుకునేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసారు. పేరిస్లో ప్రత్యేక పరిస్థితులు ఉన్నప్పుడు స్పెషల్ ఫీల్డ్ కింద 5 నుంచి 10 సంవత్సరాలు పనిచేసేందుకు పాస్టర్లకు అవకాశం కల్పిస్తారని ఈ నిబంధనను కూడా ఆయన పట్టించుకోకుండా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. షాడే స్కూల్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా 530 రోజులు పోరాటం చేసి కాపాడుకున్నామని గుర్తు చేసారు. ఇప్పుడు శానిటోరియంలో ఉన్న ఎఇఎల్సి ఆస్తులను కూడా అన్యాక్రాంతం చేయాలనే ఉద్దేశ్యంతో వారు చేస్తున్న ప్రయత్నాలను తాను అడ్డుకుంటున్నానని అందువల్లనే తన విధులకు ఆటంకం కల్పించి ఇక్కడ నుంచి పంపేయాలని కుట్ర చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో బద్దే జార్జ్ ఆంథోని, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శివాపురం లో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



పెనుగంచిప్రోలుజనవరి 25ప్రజాపాలనప్రతినిధి:పెనుగంచిప్రోలు మండలంలోని శివాపురంలో గ్రామంలో ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. భారతదేశంలో ప్రతి పౌరుడు ఓటుహక్కు వినియోగిం చుకొని మంచి నాయకున్ని ఎన్నుకునే అధికారం ఓ టుహక్కు ద్వారానే సాధ్యమవుతుందని సర్పంచ్ తే ల్ల లక్ష్మణరావు అన్నారు. ఉపాధ్యాయ రాష్ట్ర నాయ కులు శెట్టిపోగు రాము మాట్లాడుతూ ఆర్టికల్ 326 ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడు ఓటుహక్కుని వినియోగించుకునే స్వతంత్రాన్ని డా. బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా క ల్పించారని, దాన్ని సరైన రితిలో వినియోగించు కో వాలని తెలియజేసారు. అనంతరం ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు లగడపాటి నాగేశ్వరావు ని శాలువా దండలతో సర్పంచ్, పాఠశా ల ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం రామలక్ష్మణ, లంకా సుధాకర్, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫె డరేషన్ రాష్ట్ర కౌన్సిలర్ శెట్టిపోగు రాము, వి ఆర్ ఓ శ్రీకాంత్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బాలాజీ, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ రాంబాబు పిఎంసి సభ్యులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దమ్మున్న పత్రిక ప్రజా పాలన: శ్రీరామ్ చిన్నబాబు



జగ్గయ్యపేట జనవరి 25 ప్రజాపాలన ప్రతినిధి ప్రజా పాలన పత్రిక స్థానిక తెదేపా నాయకులు శ్రీరామ్ చి న్నబాబు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికల్లో నిబద్ధత కలిగినటువంటిది నిజాన్ని నిర్భయంగా ఉన్నది ఉన్నట్లుగా ప్రజలకు తెలియజేయడానికి ప్రయత్నించేటువంటి పత్రిక ప్ర జా పాలనఅని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారులకు తెలియ జేయడానికి దాని నుంచి సరైన పరిష్కారం లభించడానికి ఈ పత్రిక బాగా సహకరిస్తోందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజాపాలన అధినేతరత్నరాజు రా మకృష్ణ హరీష్ తదితరులు పాల్గొన్నారు

# నేతాజీ, టంగుటూరి స్పూర్తితో యువత ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోకి రావాలి



రాజమహేంద్రవరం సిటీ ప్రజా పాలన ప్రతినిధి :సేవ్ ఆంధ్ర - జై ఆంధ్ర నినాదం తో ఆంధ్రప్రదేశ్ ను కాపాడుకుందాం రండి తరలి రండి అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పిసి)ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో ఆర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఆంధ్రులకు పిలుపు నిచ్చారు.విభజన జరిగి 7 ఏళ్ళు కావొస్తున్నా ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అగమ్యగోచరంగా వుందని, ఏ ఒక్క అభివృద్ధికి నోచుకోక పొగ నిత్యం ప్రజా ఆందోళనలతో ఆంధ్రులు అల్లాడిపోతున్నారని, పాలకులు ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారని, ప్రభుత్వ ధనాన్ని రాజకీయ అవసరాలకు దుర్వినియోగం చేసున్నారని, ఉచిత పథకాల ముసుగులో ఒక చేత్తో పెడుతు మరో చేత్తో పది రెట్లు అధికారికంగా లాక్కొంటున్నారని,ప్రభుత్వ పాలనా వైఫల్యం కారణంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు అడుగంటి పోయాయని, పేద వర్గాలకు చెందిన బిడ్డలు పస్తులతో జీవిస్తున్నారని, ఆ కారణంగా ఆ వర్గాల బిడ్డలలో పోషక ఆహారం లోపించి ఎక్కువ శాతం అనారోగ్యాలకు గురైతున్నారని, పాలకుల్లో ఏ ఒక్కడు స్థానిక అభివృద్ధి కోసం ఆలోచించే విజన్ వున్న నాయకుడు లేకపోవటం ఆంధ్రుల దురదృష్టం అని, ప్రభుత్వ కార్యాలయాల్లో పిఆర్సి ఆందోళనకు ముందు కూడా స్వచ్ఛమైన పౌర సేవలు ప్రజలు పొందలేక పోయారని,సమర్థత లేని పాలకులతో పాలన సాధ్యం కాదని ఆయన తీవ్ర ఆవేదన చెందారు. స్వదేశీ పాలన కోసం బ్రిటిష్ పాలకులకు దడ పుట్టించిన ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ శుభాష్ చంద్రబోస్,ఆంధ్ర సింహంగా పేరుగాంచిన టంగుటూరి ప్రకాశం పంతులు మహానేతలు పుట్టిన భారత గడ్డలో నేడు అలాంటి వారి స్ఫూర్తి కొరవడిందని, నేడు ఆంధ్రప్రదేశ్ లో నడుస్తున్న ప్రజా ఉద్యమాలు అన్ని పాలకులు చేసిన మోసం నుండే పుట్టినవే నని, భారత ప్రధాని నుండి నేటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వరకు ఆంధ్రులను మోసగించిన వారేనని,ఆంధ్రప్రదేశ్ లో సామాన్యుడు నుండి అమాత్యుడు వరకు కనీస పౌర భద్రత లేదని, ఆంధ్రప్రదేశ్ లో బ్రతకాలి అంటే మూగ వానిలా బ్రతకాలి లేకుంటే అన్ని మూసుకుని రాజీపడి బ్రతకాలని, ఆంధ్రలో హక్కులు చదువుకోవటానికి,వినటానికి మాట్లాడుకోవటానికి మాత్రమే పనికొస్తున్నాయని, నేతాజీ, టంగుటూరి స్ఫూర్తితో ఆంధ్రులు సరికొత్త రాజకీయ నిర్మాణంలో భాగస్వాములుగా చురుకైన భాద్యతతో మన ఆంధ్రప్రదేశ్ ను, మన రాష్ట్ర పాలనను కాపాడుకోవాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ లో నేతల మోసం తో ఉద్భవించిన సెగతో మన రాష్ట్ర భవిష్యత్ నిర్వీర్యం అయిపోతుందని, ఆంధ్రప్రదేశ్ లో గల 13 జిల్లాల అభివృద్ధి ఎడారిగా మారుతుందని, అన్ని వనరులు వున్న ఆంధ్రప్రదేశ్ రాజకీయ కాలుష్యం కారణంగా శిధిలమైపోతుందని, ప్రశ్నించే వారిని భయపెట్టడం, భయపెడుతున్న వారిని గౌరవించటమే నేటి పాలన తీరుగ వుందని, ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటి వరకు పాలించిన రాజకీయ పార్టీలన్న విఫలమయ్యాయని, పాలనకు అర్హులు కాని విధంగా అనేక కుంబకోణాల్లోను, ఆర్థిక నేరాల్లోను, రాజకీయ నేరాల్లోను వీరి బలహీనతలు వేళ్లునుకుని పోయాయని, వీరి బలహీనతలను కేంద్ర ప్రభుత్వ అవసరాలకు ఆంధ్ర పాలకులను బానిసలుగా మార్చుకుంటు ఆంధ్ర భవిష్యత్ ను విదేశి, స్వదేశీ పెట్టుబడి దారులకు అమ్మేస్తున్నారని ఆయన తీవ్ర ఆరోపణ చేసారు. ప్రభుత్వ వేధింపులకు భయపడి ఆంధ్రులు మౌనంగా వుంటే అన్నపూర్ణ వంటి ఆంధ్రప్రదేశ్ ఆకలి రాష్ట్రంగా మారే ప్రమాదం వుందని, ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న ప్రతి ఉద్యమం వెనుక పాలకుల మోసం సుస్పష్టంగా కనబడుతుందని, ప్రత్యేక హోదా, విభజన హామీలు ఉద్యమం కావొచ్చు,రాజధాని ఉద్యమం కావొచ్చు, ఇతర ఆందోళనలు కావొచ్చు,నేటి ఉద్యోగుల సమ్మె బాట కావొచ్చు, న్యాయస్థానాల ఆగ్రహం కావొచ్చును అన్నింటకు ప్రభుత్వ పాలనా వైఫల్యవే ప్రధాన కారణం అని, ఆంధ్రప్రదేశ్ లో అన్నం పెట్టె రైతునుండి సామాన్యుడు వరకు కనీస భద్రత లేకుందని, అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయిందని, ఉద్యోగి అవినీతికి పౌరులు బలిఅవుతుంటుంటే,అవినీతి ఉద్యోగి విచారణ అధికారికి బలిపశువుగా మారుతున్నారని, ప్రతి అవినీతి ఉద్యోగి రాజకీయ పాలకులుకు బలిపశువులుగా మారుతున్నారని, ఈ కలుషిత పాలనే ప్రభుత్వ పాలనగా ప్రజలు ఆచరించాలనే ఆటవిక శాసనాలు నేడు రాజ్యమేలుతున్నాయని, సమాంతర మాఫియాలకు, ప్రభుత్వ పాలనకు నేడు పెద్ద వ్యత్యాసం ఏమి లేదని ఆయన వేలెత్తి చూపారు.నా రాష్ట్రం, మన రాష్ట్రం, నేను ఆంధ్రుడను, నాది ఆంధ్రప్రదేశ్ అని గర్వంగా చెప్పుకునే గురుతర బాధ్యతతో గతించిన ఆంధ్ర పౌరుషాన్ని ఒక్కసారి జ్ఞప్తికి తెచ్చుకుని కుల పాలకులను తరిమేద్దాం, ఆంధ్రప్రదేశ్ ను సంపన్న రాష్ట్రంగా సాధించి చూపిద్దాం, యుద్ధప్రాతిపాదికన మన ఆంధ్రప్రదేశ్ ను కాపాడుకోవటం ఆంధ్రుడు తోనే సాధ్యం అని ప్రతి ఆంధ్రుడు గుర్తెరిగి సేవ్ ఆంధ్ర - జై ఆంధ్ర అంటు వాడ వాడల ఎలుగెత్తి చాటాలని,మన బిడ్డల భవిష్యత్ కోసం, మన రాష్ట్ర అభివృద్ధి కోసం రణమా ! మరణమా ! అని ప్రతి ఆంధ్రుడు తేల్చుకునే రోజు ప్రస్తుతం ఆసన్నమైనదని, నలుమూలల వున్న ఆంధ్రులు అంత ఏకం కావాలని ఆర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఉద్యమ శంకారావంతో ఆంధ్రులను ఆహ్వానిస్తున్నారు. సభకు ఆర్పిసి నగర సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఆర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ ఎవిఎల్ నరసింహారావు,దుడ్డె త్రినాద్, ఆర్ కే చిట్టి,దుడ్డె సురేష్ ,వర్ధనపు శరత్ కుమార్,సిమ్మా దుర్గారావు కొల్లి సిమ్మన్న పిల్లాడి ఆంజనేయులు, మోర్త ప్రభాకర్ , వాడపల్లి జ్యోతిష్ వల్లి శ్రీనివాసరావు, వల్లి వెంకటేష్, ముదపాక రామకృష్ణ,కొలిపిల్లి లక్ష్మణరావు,వడాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే కార్యక్రమములో డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ ఫోటోను పెట్టాలి



నరసరావుపేట.ప్రజాపాలన : రిపబ్లిక్ డే కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోలు పెట్టాలని ఏపీ పి టి డి ఎంప్లాయిన్ వెల్ఫేర్ అసోసియేషన్ గుంటూరు జిల్లా సెక్రటరీ జి.రవికుమార్ కోరారు. సోమవారం ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ భారతదేశ రిపబ్లిక్ డే ఇండియా మారిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అని అన్నారు. రిపబ్లిక్ డే కార్యక్రమంలో అంబేద్కర్ ఫోటోలు పెట్టక పోవడం చాలా బాధాకరమని అన్నారు. రిపబ్లిక్ డే రోజు జరిగే కార్యక్రమాలు అంబేద్కర్ ఫోటో పెట్టే విధంగా జీవోను విడుదల చేయాలని రవి కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## రిపబ్లిక్ డే వేడుకల్లో అంబేద్కర్ ఫోటో పెట్టాలి



పెనమలూరు, ప్రజాపాలన ప్రతినిధి: దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత సాంఘిక. ఆర్థిక. రాజకీయ న్యాయం జరిగినప్పుడే అందరికీ సమాన అవకాశాలు దక్కుతాయని భావించిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని. పివి రావు మాలమహానాడు కృష్ణా జిల్లా అధ్యక్షుడు గోగులమూడి రాజు అన్నారు. ఈసందర్భంగా మంగళవారం కంకిపాడు మాల మహానాడు కార్యాలయంలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ సర్వ సత్తాక. సామ్యవాద. లౌకిక. ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాన్ని నిర్మించాలనే సదుద్దేశంతో 11 నెలల 18 రోజుల పాటు శ్రమించి. ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపి భారత రాజ్యాంగాన్ని లిఖించారని ఆయన అన్నారు. తాను రాసిన రాజ్యంగా రచనలను 1949 నంబర్ 26న సమర్పించారు. దాన్ని ఆమోదించిన ప్రభుత్వం. 1950 జనవరి 26న రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చింది. అప్పటి నుంచి ఆరోజును రిపబ్లిక్ డే గా జరుపుకుంటున్నాము అని ఆయన అన్నారు. కానీ ఈ వేడుకలలో అంబేద్కర్ చేసిన సేవల గుర్తు చేసుకోవడం కాదు కదా. కనీసం ఆయన ఫోటో ని కూడా పెట్టకుండా విస్మరిస్తున్నారని అన్నారు. విద్య. ఉద్యోగ. రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు. ఓటు హక్కు. జీవించే హక్కు. సమానత్వ హక్కు. ఇలా ప్రజల కోసం ఎన్నో హక్కులను ప్రజల కోసం అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచాలని. అంబేద్కర్ భారత రాజ్యాంగం లిఖించకుండా ఉంటే ఈ రాజ్యమే లేదని అన్నారు. కానీ. ప్రభుత్వాలు. పాలకులు. పౌరసమాజం రిపబ్లిక్ డే వేడుకలలో కొన్నిచోట్ల అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టకుండాకొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని అందుకే రాష్ట్రప్రభుత్వం రిపబ్లిక్ డే వేడుకలలో అంబేద్కర్ చిత్రపట్టాలని పెట్టాలని. ప్రత్యేక జీవో ని ఇవ్వాలని గోగులమూడి రాజు ప్రభుత్వాన్ని కోరారు.


## కే కన్వెన్షన్ కు వస్తే గుడివాడ నియోజకవర్గ ప్రజలే నీ అంతు చూస్తారు

### నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం హెచ్చరిక



గుడివాడ, జనవరి 25: రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ను ఏదో చేస్తానని మాట్లాడుతున్న బుద్ధా వెంకన్న గుడివాడలోని కే కన్వెన్షన్ కు వస్తే గుడివాడ నియోజకవర్గ ప్రజలే ఆయన అంతు చూస్తారని నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం హెచ్చరించారు. మంగళవారం గుడివాడ లింగవరం రోడ్డులోని కే కన్వెన్షన్లో ఆయన మీడియాతో కే మాట్లాడారు. కే కన్వెన్షన్లో కేసినో జరిగిందని చెబుతున్న టీడీపీ నేతలు నిరూపించలేకపోతున్నారని అన్నారు. మంత్రి కొడాలి నానిని ఏదో విధంగా అల్లరి చేయాలని తోక పార్టీలతో ప్రయత్నాలు కొనసాగిస్తున్నారన్నారు. టీడీపీ నేతల మాటలు నమ్మే పరిస్థితి గుడివాడ నియోజకవర్గంలో లేదన్నారు. మంత్రి కొడాలి నానికి గుడివాడ నియోజకవర్గంలో పటిష్టమైన సైన్యం ఉందని చెప్పారు. పార్టీ బీజేపీ నేతలను రెచ్చగొట్టినా గుడివాడలో చేసేదేమీ ఉండదన్నారు. ఇప్పటికే మంత్రి కొడాలి నాని నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలుస్తూ వస్తున్నారని, ఇంకో నాలుగుసార్లు గెల్పించేందుకు గుడివాడ నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మంత్రి కొడాలి నానిపై విమర్శలు మానుకోవాలని సూచించారు. రాజకీయంగా మంత్రి కొడాలి నానిని ఎదుర్కొంటే ఎవరికీ అభ్యంతరం ఉండదన్నారు. మంత్రి కొడాలి నాని వెనక లక్షలాది మంది ప్రజలు ఉన్నారని, ఆయనపై అనవసరం ఆరోపణలు చేయవద్దన్నారు. లేకుంటే తగిన విధంగా బుద్ధి చెప్పాల్సి ఉంటుందని పెయ్యల ఆదాం హెచ్చరించారు.

## చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యేవరకు పోరాటం




భీమవరం, జనవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వేంద్ర శ్రీనివాస్ అధ్యక్షతన భీమవరం మున్సిపల్ ఎన్నికల 13,15,16,17 నూతన వార్డుల 4 వ క్లస్టర్ సమావేశము క్లస్టర్ ఇన్చార్జ్ ఎంఏ నౌషాద్ ఆధ్వర్యంలో భీమవరం తెదేపా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర పార్టీ కోశాధికారి మెంటే పార్థసారధి మాట్లాడుతూ స్థానిక మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల అభ్యర్థుల విజయం నుండి చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రిగా అయ్యేవరకూ అవిశ్రాంత పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. పట్టణ కన్వీనర్ వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర బూతులశాఖ మంత్రి కొడాలి నాని అడ్డాలో క్యాసినో జరిగినా జరగలేదని అడ్డగోలుగా మీడియా ముందు అబద్ధాలు చెబుతూ నిజ నిర్ధారణకోసం వచ్చిన టిడిపి నాయకులపై దాడి చేయించి బుద్ధ వెంకన్నను అక్రమంగా అరెస్టు చేయించారని ఈసంఘటనలను భీమవరం పట్టణ తెలుగుదేశం పార్టీ ఖండిస్తుందని తెలిపారు. క్లస్టర్ ఇన్చార్జ్ ఎంఏ నౌషాద్ మాట్లాడుతూ వార్డుల పునర్విభజన ప్రకారం కార్యకర్తలు నాయకులు ఐక్యమత్యంతో పనిచేస్తూ అభ్యర్థుల విజయానికి కృషిచేసి భీమవరం మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకుంటామని తెలిపారు. సమావేశ అనంతరం అమరావతి పరిరక్షణ సమితి ముద్రించిన 2022 క్యాలెండర్లను, వార్డు ఓటర్ల లిస్టులను మెంటే పార్థసారధి నాయకులకు పంపిణీ చేశారు. ఈసమావేశంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు ఎండి షబీనా, రాష్ట్ర మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి మాదాసు కనకదుర్గ, పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు సయ్యద్ నసీమాబేగం, అధికార ప్రతినిధి నరహరశెట్టి రూపవాణి, పార్లమెంట్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి షాబు, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్, పట్టణ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి ఫిరోజ్, వార్డు ఇన్చార్జిలు నేదునూరి గంగాధరం, ముద్దుల మావోళ్ళు, ఎండి అస్లాంభాష, ఎర్ర వెంకటసత్యనారాయణ, పడమట నరసింహమూర్తి, నల్లం గంగాధర్, దొంగ వెంకటేశ్వరరావు, పాపోలు ఏడుకొండలు, ఎస్.కె రబ్బానీ, భీమనాదం శేషారావు, పడమట సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేట డివిజన్లో కర్ఫ్యూ నిబంధనలు కఠినం

### డి.ఎస్.పి విజయ భాస్కర్ రావు



నరసరావుపేట. ప్రజా పాలన :నరసరావుపేట డివిజన్ పరిధిలో కరోనా కేసులు రోజు రోజుకి పెరుగుతున్న నేపథ్యంలో నిబంధనలు కఠినతరం చేశామని నరసరావుపేట డీఎస్పీ విజయభాస్కర్ తెలిపారు. పట్టణంలోని తన కార్యాలయంలో మాట్లాడుతూ... కరోనా కేసులు క్రమ క్రమంగా విస్తరిస్తోన్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు నేటి నుంచి కర్ఫ్యూ నియమాలు, నిబంధనలు కఠినతరం చేసినట్లు చెప్పారు. రాత్రి 11 నుంచి ఉదయం 5 వరకు కర్ఫ్యూ ఆములలో ఉంటుందన్నారు. నిబంధనలు ఉల్లఘించి బయటకు వస్తే వాహనాలు జప్తు చేయడంతో పాటు కేసులు పెడతామని హెచ్చరించారు. ప్రశాంతమైన వాతావరణం కోసం ప్రజలు అందరు సహకరించాలని కోవిడ్ నిబంధనలు పాటించాలన్నారు.



# అల వైకుంఠపురం హిందీ వివాదం ఇది





అల్లు అర్జున్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రెండేళ్ల క్రితం వచ్చిన అల వైకుంఠపురంలో సినిమా ఇప్పుడు బాలీవుడ్ ఫిల్మ్ మేకర్స్ మధ్య వివాదానికి కారణం అయ్యింది. అల వైకుంఠపురం లో సినిమా ను రాధాకృష్ణ తో కలిసి అల్లు అరవింద్ నిర్మించిన విషయం తెల్సిందే. అల వైకుంఠపురంలో సినిమా డబ్బింగ్ మరియు రీమేక్ రైట్స్ ను మనీష్ గోల్డ్ మైన్ బ్యానర్ ద్వారా కొనుగోలు చేశాడు. సినిమాకు వచ్చిన రెస్పాన్స్ తో రీమేక్ రైట్స్ ను తిరిగి అల్లు అరవింద్ భారీ మొత్తానికి మనీష్ నుండి కొనుగోలు చేయడం జరిగింది. బాలీవుడ్ నిర్మాతలతో కలిసి 'షెహజాదా' అనే టైటిల్ తో రీమేక్ చేసేందుకు సిద్దం అయ్యారు. ఇప్పటికే ఢిల్లీలో మొదటి షెడ్యూల్ పూర్తి అయ్యింది. కార్తీక్ ఆర్యన్ హీరోగా ఈ రీమేక్ రూపొందుతుంది. పుష్ప సినిమా తో అల్లు అర్జున్ కు అనూహ్యంగా ఉత్తరాదిన మంచి గుర్తింపు దక్కింది. కనుక అల వైకుంఠపురంలో డబ్బింగ్ రైట్స్ తనవద్దే ఉన్నాయి కనుక మనీష్ ఈనెల 26న అల వైకుంఠపురంలో డబ్బింగ్ వర్షన్ ను విడుదల చేయబోతున్నట్లుగా ప్రకటించాడు. డబ్బింగ్ వర్క్ కూడా పూర్తి చేసి డబ్బింగ్ వర్షన్ కు సెన్సార్ కోసం ప్రయత్నాలు చేస్తున్నాడనే వార్తలు వచ్చాయి. ఆ సమయంలోనే అనూహ్యంగా రీమేక్ లో నటిస్తున్న కార్తీక్ ఆర్యన్ డబ్బింగ్ వర్షన్ విడుదల అయితే తాను రీమేక్ లో నటించలేను అంటూ తేల్చి చెప్పాడట. దాంతో ఇప్పుడు అల వైకుంఠపురంలో సినిమా డబ్బింగ్ వర్షన్ విడుదల విషయమై మనీష్ తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంటున్నట్లుగా ప్రకటించాడు. ఈ సమయంలోనే కార్తీక్ ఆర్యన్ పై మనీష్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. అన్ ప్రొఫెషనల్ అంటూ కార్తీక్ ఆర్యన్ ను దుమ్మెత్తి పోశాడు. తాను ఈ నిర్ణయాన్ని హీరో కోసం తీసుకోలేదని... షెహజాదా నిర్మాతలు నాకు పదేళ్లుగా తెలుసు. వారి కోసం తాను ఈ నిర్ణయం తీసుకున్నాను. వారు సినిమా క్యాన్సిల్ అయితే 40 కోట్లు నష్టపోతారు. అందుకే నేను డబ్బింగ్ వర్షన్ ను థియేటర్ రిలీజ్ చేయడం లేదని తేల్చి చెప్పాడు. మనీష్ అల వైకుంఠపురంలో సినిమా డబ్బింగ్ స్క్రీనింగ్ ను క్యాన్సిల్ చేసుకున్న నేపథ్యంలో షెహజాదా సినిమా ను కార్తీక్ ఆర్యన్ కంటిన్యూ చేసే అవకాశాలు ఉన్నాయి. పుష్ప సినిమా కంటే మరింత భారీ చిత్రంగా అల వైకుంఠపురం లో రీమేక్ ఉంటుందనే నమ్మకంను మనీష్ వ్యక్తం చేస్తూ తనకు నష్టం అని తెలిసినా కూడా తప్పని పరిస్థితుల్లో డబ్బింగ్ రిలీజ్ ను క్యాన్సిల్ చేసుకున్నట్లుగా చెప్పుకొచ్చాడు.

## దీప్తి సునైనా టాలీవుడ్ లోకి ఎంట్రీ.. క్లారిటీ ఇదే!



దీప్తి సునైనా సోషల్ మీడియా లో సంచలనం, ఆ వాస్తవాన్ని కొట్టి పారేయాల్సిన అవసరం లేదు. ఆమె తన ప్రియుడు బిగ్ బాస్ ఫేమ్ షణ్ముఖ్‌తో విడిపోయి కొన్ని రోజుల క్రితం వార్తల్లో నిలిచింది. గత రెండు రోజులుగా దీప్తి సునైనా ఒక ఫీచర్ ఫిల్మ్ కోసం ఎంపిక చేయబడిందని, మరియు త్వరలో ఆమె అరంగేట్రం చేస్తుందని వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు, ఇది ఫేక్ న్యూస్ అని మరియు ఏ బ్యానర్ ఆమెను సంప్రదించలేదని తెలుస్తోంది. ప్రస్తుతం యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లో తన ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉంది. ఈ రోజుల్లో ఆమె చాలా అందంగా కనిపిస్తోంది, ఆమె ఎప్పుడు హీరోయిన్‌గా అరంగేట్రం చేస్తుందో అని తన అభిమానులు సైతం ఎదురు చూస్తున్నారు.

# భీమ్లా నాయక్ వచ్చేస్తున్నాడు.. తాజా అప్డేట్




అస్సలు సందేహ పడాల్సిన అవసరం లేదు. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భీమ్లా నాయక్ ఇప్పటికే చెప్పినట్లు ఫిబ్రవరి 25న విడుదల అయ్యేందుకు పక్కాగా ప్లాన్ చేస్తున్నారు. దీనికి తోడు వైద్య ఆరోగ్య శాఖ చెబుతున్న అంచనాల ప్రకారం.. కరోనా మూడో దశ ఫిబ్రవరి 15 నాటికి పూర్తి అవుతుందని.. ఆ తర్వాత కేసుల తీవ్రత అంతకంతకూ తగ్గిపోవటం ఖాయమని చెబుతున్నారు. దీంతో.. ఇప్పటికే లాక్ చేసిన ఫిబ్రవరి 25కు ఎలాంటి సందేహాలు లేకుండా విడుదల చేసుకోవచ్చన్న మాటను చెబుతున్నారు. అయితే.. దీనికి భిన్నమైన వాదన కూడా వినిపిస్తోంది. ఫిబ్రవరి మొదటి వారానికి కేసుల నమోదు పీక్స్ కు చేరుకుంటాయని.. ఆ తర్వాత తగ్గటానికి కనీసం ఫిబ్రవరి చివరి వరకు ఉంటుందని.. ఇప్పుడున్న పరిస్థితులే ఫిబ్రవరి 25కు ఉంటాయని కాబట్టి.. సినిమా మరోసారి వాయిదా పడే అవకాశాలే ఎక్కువన్న మాట వినిపిస్తోంది. అయితే.. ఈ వాదనలో నిజం లేదని.. ఏది ఏమైనా ఇప్పటికే ప్రకటించిన ఫిబ్రవరి 25న సినిమా విడుదల ఖాయమని స్పష్టం చేస్తున్నారు. దీనికి నిదర్శనంగా ఈ మూవీకి సంబంధించిన మరో అప్డేట్ ను ప్రస్తావిస్తున్నారు. ఈ సినిమాను ఓవర్ సీస్ లో ఫిబ్రవరి 24న విడుదల చేసేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నట్లు చెబుతున్నారు. మూడో వేవ్ ముగింపు వేళలో వస్తున్న మొదటి స్టార్ మూవీ భీమ్లా నాయక్ అవుతుందని.. ఇప్పటికే విపరీతమైన దాహంతో ఉన్న తెలుగు ప్రేక్షకులకు ఈ మూవీ ఫుల్ మీల్ గా మారతుందని.. బాక్సాఫీస్ దగ్గర రికార్డులు బద్దలు కావటమని ఖాయమంటున్నారు. సినిమా రిలీజ్ అవుతుందా? కాదా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్న వేళ.. ఓవర్ సీస్ రిలీజ్ కోసం ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయన్న అప్డేట్ పవన్ అభిమానులకు సంతోషాన్ని కలిగిస్తుందని చెప్పక తప్పదు.

# మాస్ రాజా బాలీవుడ్ ఎంట్రీకి పక్కా ప్లాన్



టాలీవుడ్ లో ఎక్కడా చూసినా ఎక్కడ విన్నా ప్రముఖంగా వినిపిస్తున్న మాట పాన్ ఇండియా.. పాన్ ఇండియా... బాహుబలి తరువాత తెలుగు సినిమా క్రేజ్ పతాక స్థాయికి చేరడం మార్కెట్ స్థాయి కూడా భారీగా పెరగిపోవడంతో మన స్టార్ హీరోల్లో చాలా మంది పాన్ ఇండియా లెవెల్లో తమ మార్కెట్ ని పెంచుకోవడానికి ప్రయత్నాలు చేయడం మొదలుపెట్టారు. ఇప్పటికే కొంత మంది ఆ వైపుగా అడుగులు వేస్తుండటంతో మరి కొంత మంది పాన్ ఇండియా స్థాయి గుర్తింపు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప ది రైజ్ దక్షిణాదితో పాటు నార్త్ లోనూ సంచలనాలు సృష్టిస్తూ హిందీ వెర్షన్ ఏకంగా 85 కోట్లు కొల్లగొట్టడంతో మన వాళ్లలో మరింత ధైర్యం పెరిగింది. ఈ మూవీ ఇచ్చిన సపోర్ట్ తో మరి కొంత మంది హీరోలు నార్త్‌నూ పాగా వేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. రానున్న వారాల్లో హిందీ నుంచి ఏ సినిమా విడుదల కావడంలేదు. దీంతో మన హీరోలు తమ చిత్రాల హిందీ వెర్షన్ లని రిలీజ్ చేయాలని ప్లాన్ చేసుకుంటున్నారు. తాజాగా ఈ జాబితాలోకి మాస్ మహారాజా రవితేజ కూడా చేరిపోయారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం ఖిలాడీ. రమేష్ వర్మ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని కోనేరు సత్యనారాయణ నిర్మిస్తున్నారు. ఆయనతో కలిసి బాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ పెన్ స్టూడియోస్ అధినేత జయంతిలాల్ గడ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మీనాక్షి చౌదరి డింపుల్ హయాతీ హీరోయిన్ లుగా నటిస్తున్నారు. యాక్షన్ ఎంటర్ టైనర్ గా రూపొందుతున్న ఈ మూవీలో మాస్ మహారాజా రవితేజ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ఈ రెండు పాత్రలు చాలా కొత్తగా వుండబోతున్నాయి. పైగా ఇందులో బాలీవుడ్ నటులు ముఖేష్ రుషి నికితిన్ ధీర్ సచిన్ ఖేడేకర్ ఠాకూర్ అనూప్ సింగ్ కీలక పాత్రల్లో నటిస్తుండం ఈ చిత్రంలోని కథ కథనం బాలీవుడ్ ప్రేక్షకుల్ని తొప్పక౦డా ఆకట్టుకుంటుందని రవితేజ మేకర్స్ బలంగా నమ్ముతున్నారట. ఆ కారణంగానే ఈ మూవీ హిందీ డబ్బింగ్ వెర్షన్ ని భారీ స్థాయిలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. గతంలో రవితేజ నటించిన చిత్రాలేవీ హిందీ డబ్బింగ్ వెర్షన్ థియేటర్లలో విడుదల కాలేదు ఇదే తొలిసారి. దీంతో ఖలాడీ చిత్రాన్ని హిందీలోనూ పుష్ప తరహాలో భారీ స్థాయిలో రిలీజ్ చేయాలని మేకర్స్ ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చేశారని తెలిసింది. పెన్ స్టూడియోస్ కి ఉత్తరాదిలో మంచి పట్టుంది. వారి కారణంగానే ఖిలాడీని ఉత్తరాదిలో భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్నారట. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 11న విడుదల చేస్తున్నామంటూ మేకర్స్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చేశారు. రిలీజ్ డేట్ పోస్టర్ ని మరో సారి రిలీజ్ చేశారు కూడా. ఇదే తేదీన ఖిలాడీ హిందీ వెర్షన్ ని కూడా విడుదల చేయబోతున్నారట. తొలిసారి ఉత్తరాది థియేటర్లలో విడుదల కానున్న రవితేజ ఖిలాడీ అక్కడ ఏ స్థాయిలో ఆకట్టుకుంటుందన్నది తెలియాంటే ఫిబ్రవరి 11 వరకు వేచి చూడాల్సిందే.

# ప్రభాస్ - నాగ్ అశ్విన్ కాంబోలో మరో సినిమా..?





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ వరుస సినిమాలను లైన్ లో పెడుతూ ఫ్యాన్స్ ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. ప్రస్తుతం ఇండియాలోనే బ్యాక్ టూ బ్యాక్ పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ తో బిజీగా ఉన్న స్టార్ హీరో మన డార్లింగ్ అనడంలో అతిశయోక్తి లేదు. ఈ సినిమాలన్నీ ఎప్పుడు కంప్లీట్ అవుతాయి.. ఎప్పుడు రిలీజ్ అవుతాయనేది పక్కన పెడితే.. యంగ్ రెబల్ స్టార్ మాత్రం కొత్త స్క్రిప్ట్ ఓకే చేస్తూ.. అడ్వాన్సులు తీసుకుంటూ ఫుల్ స్వింగులో ఉన్నాడని చెప్పవచ్చు. అయితే ఇప్పుడు లేటెస్టుగా బాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ కరణ్ జోహార్ తో అగ్ర కథనాయకుడు ఓ మూవీకి కమిట్ అయ్యారనే న్యూస్ ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ప్రభాస్ నటించిన 'రాధేశ్యామ్' సినిమా షూటింగ్ పూర్తి చేసుకొని విడుదలకు సిద్దంగా ఉంది. అలానే 'ఆదిపురుష్' 'సలార్' 'ప్రాజెక్ట్ %ఖ%' వంటి చిత్రాలు సెట్స్ మీద ఉన్నాయి. ఇదే క్రమంలో సందీప్రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్' అనే సినిమా చేయనున్నారు. ఇక మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో బాలీవుడ్ దర్శకుడు సిద్దార్థ్ ఆనంద్ తో డార్లింగ్ ఓ మూవీ చేస్తారనే టాక్ ఉంది. డీవీవీ దానయ్య నిర్మాణంలో మారుతితో ప్రభాస్ ఓ సినిమా చేస్తారని గత రెండు రోజులుగా ముమ్మరంగా ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో కరణ్ జోహార్ తో ఓ మూవీ చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నాడని టాక్ నడుస్తోంది. 'బాహుబలి' చిత్రాన్ని హిందీలో రిలీజ్ చేసిన కరణ్ జోహార్.. ధర్మా ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రభాస్ తో ఓ సినిమా చేయడానికి ఎప్పటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకు గాను డార్లింగ్ కు భారీ రెమ్యూనరేషన్ ఆఫర్ చేసినట్లు గతంలో వార్తలు వచ్చాయి. అయితే ఇన్నాళ్లకు బాలీవుడ్ అగ్ర నిర్మాతతో ప్రభాస్ సినిమా కార్యరూపం దాల్చబోతోందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అంతేకాదు ఈ పాన్ ఇండియా చిత్రాన్ని మహానటి దర్శకుడు నాగ్ అశ్విన్ డైరెక్ట్ చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఇప్పటికే ప్రభాస్ – నాగ్ అశ్విన్ కాంబినేషన్ లో "ప్రాజెక్ట్ కె" అనే పాన్ వరల్డ్ మూవీ రూపుదిద్దుకుంటున్న సంగతి తెలిసిందే.

ఇది పూర్తవ్వగానే మళ్లీ ప్రభాస్ కోసమే దర్శకుడు స్క్రిప్ట్ వర్క్ మొదలుపెట్టనున్నారట. అత్యంత భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని రూపొందించడానికి రెడీ అయిన కరణ్ జోహార్.. 'ప్రాజెక్ట్' సినిమాని బాలీవుడ్ లో ప్రమోట్ చేసే బాధ్యత కూడా తీసుకోబోతున్నారట. ధర్మా ప్రొడక్షన్స్ లో ప్రభాస్ – నాగ్ అశ్విన్ ల సినిమాపై త్వరలోనే అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి.

# సర్కారు వారి పాట"పై మళ్ళీ అదే సెన్సేషనల్ బజ్.!




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న లేటెస్ట్ అండ్ మోస్ట్ అవైటెడ్ సినిమా "సర్కారు వారి పాట" కోసం అందరికీ తెలిసిందే. దర్శకుడు పరశురామ్ పెట్ల తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో మహేష్ ని మళ్ళీ చాలా కాలం తర్వాత ఒక సరికొత్త మేకోవర్ లో చూడబోతున్నాము. అయితే ఇదిలా ఉండగా ఓ పక్క మహేష్ పాన్ ఇండియన్ ఎంట్రీ కోసం కూడా అభిమానులు సహా మూవీ లవర్స్ కూడా ఎప్పుడు నుంచో చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నిజానికి అయితే మహేష్ తన లుక్స్ కి కానీ పర్సనాలిటీకి గాని వాటిని మించి తాను సినిమా పట్ల పడే కష్టానికి గాని హాలీవుడ్ సినిమాల్లో అయినా కరెక్ట్ గా సెట్టయిపోతాడు ఇది ఎవరూ కూడా కాదనలేని మాట. అయితే ఇదిలా ఉండగా తాను ఇప్పుడు చేస్తున్న సినిమా సర్కారు వారి పాట పైనే ఆ మధ్య పాన్ ఇండియా రిలీజ్ అంటూ కొన్ని ఊహాగానాలు వినిపించాయి కానీ తర్వాత నెమ్మదిగా ఫేడ్ అవుట్ అయ్యాయి. కానీ ఇప్పుడు మళ్ళీ ఈ సెన్సేషనల్ బజ్ వినిపిస్తుంది. బహుశా ఈ సినిమా తెలుగుతో పాటు హిందీలో కూడా రిలీజ్ ఉండొచ్చని మహేష్ పాన్ ఇండియా ఎంట్రీ ఈ సినిమా నుంచే చిన్నగా స్టార్ట్ చెయ్యొచ్చని టాక్. దీనిలో ఎంత వరకు నిజముందో అనేది తెలియాలి. ఇది పక్కన పెడితే తర్వాత త్రివిక్రమ్ తో రాజమౌళి తో సినిమాలు మాత్రం పాన్ ఇండియా ఫ్లిక్స్ గా ఫిక్స్ అయ్యాయి.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com